అందరూ
సుఖ సంతోషాలతో...
హాస్యానందంగా
ఉండాలని...
ఆంగ్ల నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు



హాస్యానందం

తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

జనవరి-2021

₹ 20/-





## స్పెషల్ ఓపెనింగ్

తెలుగులో హాస్యాన్ని నిలబెట్టేది ప్రధానంగా కార్టూనిస్టులే!

చక్కెరకేళి
పేరడీ పాటల ఫలితాలు

దెయ్యాలకే ఓ లోకముంటే...
అనుబంధ కార్టూన్ల పుస్తకం

4 కార్టూన్ల పోటీలు

# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం 2021 సందర్భంగా

## కార్టూన్ పోటీలు



**శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20**

**తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం** సందర్భంగా

హాస్యానందం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మకమైన ఈ కార్టూన్ పోటీలో మన కార్టూనిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ...

| | | |
|---|---|---|
| మొదటి బహుమతి | - ₹ 10,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| రెండవ బహుమతి | - ₹ 6,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| మూడవ బహుమతి | - ₹ 4,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| విశిష్ట బహుమతులు (20) | - ₹ 1,000/- | + ప్రశంసా పత్రం |

బాపు రమణ అకాడమీ
ఆత్రేయపురం-హైదరాబాద్

**బాపురమణ కార్టూన్ పురస్కారం-2021**

2020 జనవరి నుండి 2021 జనవరి దాకా మీరెన్నో పత్రికల్లో, వెబ్ మెగజైన్‌లలో ఎన్నెన్నో మంచి కార్టూన్లు వేసి ఉంటారు. వాటిలో మీకు బాగా నచ్చిన కార్టూన్ ఒక్కటి (ఎప్పుడు పబ్లిష్ అయిందో ఆ తేదీతో పాటు) పంపిస్తే వాటిల్లో ఒక దానికి బాపు రమణ పురస్కారం ఇస్తూ సన్మానించాలని నిర్ణయించాం! **8000 రూపాయల పురస్కారం** తో పాటు... ప్రశంసా పత్రం, సత్కారం.




ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ శేఖర్ పేరిట **శేఖర్ అవార్డు 2021** కార్టూన్ పోటీకి **'సోషల్ మీడియా'** అనే అంశంతో కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం! **10,000 రూపాయల పురస్కారం** తో పాటు ప్రశంసాపత్రం, మెమెంటో.




బాపురమణ అకాడమీ, ఆత్రేయపురం-హైదరాబాద్ వారు ప్రముఖ కార్టూనిస్ట్ **కుమారి రాగతి పండరి** జ్ఞాపకార్థం ఓ మహిళా కార్టూనిస్ట్‌కి **కుమారి రాగతి పండరి పురస్కారం-2021** అందజేస్తున్నారు. వివరాలు హాస్యానందం మే2021 సంచికలో...

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ- 2021, 1, ఏప్రియల్**

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను- **hasyanandampoteelu@gmail.com**

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్ఛమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక


199 వ సంచిక

జనవరి–2021 | 18వ సంవత్సరం

ముఖచిత్రం: అనుపమపరమేశ్వరన్

సంక్రాంతి శోభ: వనజశ్రీ

*Publisher& Editor*-**Ramu.P**



*Full Pillar-* Bnim

*Well Wishers:* Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik,
Sanku

*D.T.P:* P. Ramalakshmi, 9440304993

*Perpetuals:* A.Dayakar, Bachi, Krishna,
Chaitanya, Lepakshi, Bannu,
Nagisetty, Nagraj, Venkat

సంవత్సర చందా రూ.300/-

2 సంవత్సరాల చందా రూ.500/-

జీవిత చందా రూ.5000/-లు



Editorial Office:

**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503,**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**



**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.


హాస్యానందం
అభిమానులకు...
ఆప్తులకు...
సన్నిహితులకు...
ఆంగ్ల
నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు

Ramu.P



**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in every page Satisfaction in every smile

# హాస్యానందం

## చక్కెర 'కేళి'

### షుగర్ వ్యాధి -
### పేరడీ పాటల పోటీలో
### 1000 రూపాయలు బహుమతి
### పొందిన పాటలు


| | | |
|---|---|---|
| 'జనశ్రీ' కుడికాల జనార్ధన్ | -రచించిన పాట | -9 |
| సునీత మైనేని | -రచించిన పాట | -15 |
| కాకరపర్తి సుబ్రహ్మణ్యం | -రచించిన పాట | -19 |
| రాయపురెడ్డి సత్యనారాయణ | -రచించిన పాట | -38 |
| ధూళిపాళ్ళ హనుమంతరావు | -రచించిన పాట | -38 |
| ఇంద్రగంటి మధుసూదనరావు | -రచించిన పాట | -43 |
| పరిమళ కళ్యాణ్ | -రచించిన పాట | -43 |
| డాక్టర్ రమణ యశస్వి | -రచించిన పాట | -49 |
| ఇందూరి శ్రీనివాస్ | -రచించిన పాట | -50 |
| దినవాహి సత్యవతి | -రచించిన పాట | -50 |


## సీరియల్స్


లక్కీఫెలో - జి.రవికిరణ్ (12)







ఇందు చందు-నవ్వులవిందు -కండ్లకుంట శరత్‌చంద్ర (46)


## కథలు


సర్‌నేమ్ -డాక్టర్ ఫణి చక్రవర్తి (18)







రాజాధిరాజు...సుబ్బరాజు -మీగడ వీరభద్రస్వామి (40)

హమ్మ నా అత్తో!- భాగవతుల భారతి (51)




### శీర్షికలు


| | |
|---|---|
| శంకర్‌గారి రేఖాశీస్సులు | -7 |
| తర్కారావు కథలు -గంగాధర్ వడ్లమన్నాటి | -42 |


## ప్రత్యేకం




స్పెషల్ ఓపెనింగ్- ఫన్‌పంచ్- గుండు సుదర్శన్ (10)





మల్లాది వెంకటకృష్ణమూర్తిగారితో ముఖాముఖీ (16)






బాపు-రమణ పురస్కార మహోత్సవం (37)





గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు (44)


నెలనెలా నవ్వుల వెన్నెల (52)


స్థలాభావం వలన ఈ నెల కార్టూన్ శీర్షికలు ప్రచురించబడలేదు గమనించగలరు.

### అనుబంధ పుస్తకం మీ కోసం

**21వ** పేజీ నుండి **36వ** పేజీ వరకు పేజీలు బయటకు లాగి **36వ** పేజీలో గుర్తు పెట్టిన దగ్గర లోపలకు మడత పెట్టండి. మడిచిన దగ్గర పిన్ కొట్టి పైన కట్ చేస్తే, 32 పేజీల ఒక పుస్తకం తయారవుతుంది.
ఈనెల అనుబంధ పుస్తకం- ప్రముఖ కార్టూనిస్టు **డా॥ రావెళ్ళ శ్రీనివాసరావు- 'దెయ్యాలకే ఓ లోకముంటే?!** .

హాస్యానందం సౌజన్యంతో

## శ్రీమతి గోవిందరాజు సీతాదేవి స్మారక కార్టూన్ పోటీ




శ్రీమతి గోవిందరాజు సుభద్రా దేవి
(డైరెక్టర్ బాలభవన్, నెల్లూరు)
వీరి తల్లి
శ్రీమతి గోవిందరాజు సీతాదేవి
ప్రముఖ కథా రచయిత్రి,
సాహితీవేత్త గారి స్మారకంగా ఈ పోటీని నిర్వహిస్తున్నారు.

**మొదటి బహుమతి-రూ.1500 ✦ రెండవ బహుమతి -రూ.1000**
**ఐదు ప్రత్యేక బహుమతులు -రూ.500**

- ✦ పోటీకి 2 కార్టూన్లు మాత్రమే పంపాలి.
- ✦ కేవలం హాస్య ప్రాధాన్యంగా ఉండాలి
- ✦ 300dpi లో స్కాన్ చేసి ఈ మెయిల్‌కి పంపండి- **hasyanandampoteelu@gmail.com**

మార్చి నెలలో నెల్లూరులో బహుమతి ప్రదానోత్సవ సభ జరుగును. కార్టూను ఎగ్జిబిషన్ కూడా నిర్వహించబడును. మరిన్ని వివరాలు హాస్యానందం మార్చి సంచికలో ప్రచురించబడుతుంది.

**కార్టూన్ చేరవలసిన ఆఖరు తేదీ 10-2-2021**

హాస్యానందం సౌజన్యంతో

## గుదిబండి వెంకట రెడ్డి (విశ్రాంత ప్రభుత్వ ఉప కార్యదర్శి) నిర్వహించు కార్టూన్ పోటీ



గుదిబండి వెంకట రెడ్డి గారు కార్టూనిస్టులను ప్రోత్సహించాలనే ఆశయంతో నిర్వహిస్తున్న ఈ పోటీకి తెలుగు కార్టూనిస్టులను పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నారు.

**మొదటి బహుమతి-రూ.1500 ✦ రెండవ బహుమతి -రూ.1000**
**ఐదు ప్రత్యేక బహుమతులు -రూ.500**

ఒక్క కార్టూన్ మాత్రమే పంపాలి ✦**అంశం:** ఏదయినా ఫర్వాలేదు.
న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం.

మార్చి నెలలో హైదరాబాద్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్. కె.వి. రమణాచారి ఐ.ఏ.యస్ (రి) గారి ద్వారా, పి. రాము ఎడిటర్, హాస్యానందం, మరియు ఇతర పెద్దల సమక్షంలో నగదుతో పాటు సత్కారం జరుగుతుంది.

**కార్టూను, అడ్రసు, సెల్ నెంబర్ తో పాటు పంపవలసిన చిరునామా:**
**జి. వెంకట రెడ్డి,**
**B70/F1, పి.యస్. నగర్, విజయనగర్ కాలనీ, హైదరాబాద్ -57**
**తెలంగాణ స్టేట్. సెల్ :9849882783**

**కార్టూన్ చేరవలసిన ఆఖరు తేదీ 15-2-2021**


NINEON
NINEON ENTERPRISES
Regd No. 1865 of 2019
Govt. of Telangana

మీ పిల్లల వివాహ సంబంధాల కోసం
వెతుకుతున్నారా?
కరోనా టైమ్‌లో ఎక్కడికి వెళ్లలేక సంబంధాల కోసం
వేచి చూస్తున్నారా?



బ్రాహ్మణ బంధువులకు విజ్ఞప్తి!

https://www.matrimony.nineon.in/
మీ కోసమే సేవాభావంతో ప్రారంభించబడింది.
బ్రాహ్మణులకోసం, బ్రాహ్మణులచే రూపొందించబడి, బ్రాహ్మణులచే నిర్వహింపబడుతున్న... ఈ బ్రాహ్మణ మ్యాట్రిమోనీ https://www.matrimony.nineon.in/ వెబ్‌సైట్‌లో మీ పిల్లల వివరాలు నమోదు చేసుకోండి.
మీ పిల్లలకు సరైన జోడిని ఎంపిక చేసుకోండి. వారి దాంపత్య బంధానికి బంగారు బాటలు వేయండి.

పూర్తి వివరాలకు సంప్రదించండి:

Founder & President: **Sripathi Narasimharao,** Mob. 79891 11022
Secretary: **Cheruvu Veerabhadra Murthy,** Mob. 93472 22439
Vice President: **Pingali Chandrasekhar,** Mob. 90528 32345
CEO - Treasurer: **Yellapragada Siva Sankar,** Mob. 94927 29245
Joint Secretary: **Yellapragada Sreedhar,** Mob. 97040 12992
Technical Director: **Palakodeti Ramana Kumar,** Mob. 86881 34897
Chief Co-ordinator: **Pisupati Suvarchala Devi,** 96527 83725

Note: Please Pay **350/-** either into the bank account:
**M/S NINEON ENTERPRISES**, **Karur Vysya Bank**, A/c No. **460135000006500**, Branch: **East Anandbagh**
Hyderabad, IFSC Code: **KVBL 00001460** or paytm/google pay **Mr. Sankalp** - 96409 15458
After making payment please send payment screen shot along with name and mobile number to WhatsApp Nos.
**Mrs. Suvarchala** - 96527 83725 Or **Mr. Narasimha Rao** - 79891 11022 Or **Mr. Siva Sankar** - 94927 29245

# హాస్యానందం


## ఈసౌండ్

◆ **బి.మనోహర్, హైదరాబాద్**

**మ**న ఊహాలకందకుండా ఉండేవి ఎప్పుడూ మనల్ని ఆకట్టుకుంటాయి. ఆ విషయంలో నాకు తెలిసి హాస్యానందంది మొదటి స్థానం. పత్రిక రూపొందించటంలో ఎలాంటి మొనాటమీ లేకుండా మీరు తీర్చి దిద్దుతున్న తీరు అభినందనీయం. అందుకేనేమో మహామహులు దీన్ని వేదికగా చేసుకుని పోటీలు నిర్వహిస్తున్నారు. యండమూరిగారి కార్టూన్ పోటీలో మొదటి బహుమతి పొందిన కార్టూన్ గొప్ప కార్టూన్. నవ్విస్తూ ఆలోచింపజేసిందా కార్టూన్. ప్రసిద్ధ గారికి అభినందనలు. ఇక టీవీ సీరియల్‌పై కథలు, కార్టూన్లు– మన జనాలు సీరియల్స్‌కు ఎంతగా బానిసై పోయారో 'చిత్రం' చూపించారు. హ్యాట్సాఫ్ టు హాస్యానందం.

◆ **కూరేళ్ళ నాగమణి, విశాఖపట్టణం**

**టీ**వీ సీరియళ్ళ ప్రత్యేక సంచిక హాస్యానందం మన బానిస బ్రతుకుని కళ్ళకు కట్టించింది. కథలు, కార్టూన్లు సూపర్. ముఖ్యంగా ముఖచిత్రం మీద కార్టూన్. టీవీ చూస్తూ నరకానికి సునాయాసంగా వెళ్ళిపోతున్న ఆ మహిళామణి నేటి ఎందరో మహిళ లకు నిలువుటద్దం! ఇక బెస్ట్ కార్టూన్‌గా ఎంపిక చేసిన కార్టూన్ కూడా నేటి పరిస్థితులకు అద్దం పట్టింది. కథల విషయానికొస్తే... వివిధ ఇతివృత్తాలతో చెప్పినా అన్ని కథలు సీరియళ్ళ ప్రభావం మన మీద ఎంతలా ఉందో తేల్చి చెప్పాయి. చిన్న చిన్న బిట్లుగా ఇచ్చిన 'టీవీ సీరియల్స్' పంచ్‌లు బావున్నాయి. హాస్యానందం ప్రత్యేక సంచిక తన ప్రత్యేకతని నిలబెట్టుకుంది.




◆ **పి.రాజేశ్వరి, రాజమండ్రి**

**య**ండమూరిగారు నిర్వహించిన కార్టూన్ పోటీలో బహుమతులు పొందిన కార్టూన్లన్నీ బావు న్నాయి. మొదటిబహుమతి పొందిన కార్టూనైతే నేటి నాయకుల తీరుకు నిదర్శనం. ఈ మధ్య మన పత్రికలో కార్టూన్లు చాలా బావుంటున్నాయి. తర్కారావు కథలు, సెంటర్ అట్రాక్షన్ శీర్షికలు బావున్నాయి. గుండు సుదర్శన్‌గారి సమాధానాలు చాలా బావుంటున్నాయి. డిశంబర్ సంచికలో 'హాయ్‌సానందంగా' లో– 'అభిమా నించే ఆత్మీయులు అందిస్తున్న అండదండలతో ఏ ఒడిదుడుకులు లేకుండా పత్రిక నిర్వహిస్తున్నామన్న' ఎడిటర్ గారి మాట 'హాస్యానందం' సక్సెస్‌ని ఒక్క మాటలో చెప్పారు. ఆల్ ది బెస్ట్ హాస్యానందం!

◆ **కె.నీరజ,హైదరాబాద్**

**డి**శంబర్ హాస్యానందంలో టీవీ సీరియళ్ళ కథలు కార్టూన్లు చాలా బావున్నాయి. ఒక గమ్మత్తైన విషయ మేమిటంటే 'భలే ఇల్లాలు' అనే కథలో జరిగిన సంఘటన నా నిజ జీవితంలో జరిగింది. మా పక్కఫ్లాట్‌లో ఎప్పుడూ ఏదో అరుపులు వినిపిస్తుండేవి. వీళ్ళేంటీ ఎప్పుడూ ఇలా గొడవ పడ్తుంటారా అనుకునే దాన్ని. ఒకరోజు ఆ అరుపులు తారాస్థాయికి చేరడమే కాకుండా 'ఆవిడ' ఏడుపు కూడా జత కలిసింది. ఇక ఆగలేక పక్కపోర్షన్ తలుపు తట్టాను. విషయం తెలుసుకున్న నా ఆశ్చర్యానికి అంతేలేదు.... వాళ్ళ నవ్వుకూ అదుపే లేదు. మా సంఘటనే 'ప్రసాద్' గారు రాసారా అనిపించింది. మరోసారి ఆ సంఘటన గుర్తు చేసిన హాస్యానందానికి థ్యాంక్స్!

## శ్రీకనపర్తి చిట్టిబాబు (SBI) హాస్యానందం సౌజన్యంతో నిర్వహిస్తున్న కార్టూన్ పోటీ

**కార్టూన్ ఇష్టులు శ్రీ కనపర్తి చిట్టిబాబుగారు కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సంకల్పంతో హాస్యానందంతో కలిసి ఈ పోటీని నిర్వహిస్తున్నారు. కార్టూనిస్టులందరూ పాల్గొని ఈ పోటీని విజయవంతం చేయాలని మనవి.**



**అంశం**
**నేటి స్వామీజీలు**

నిబంధనలు:

- ఒకోక్కరు ఒక కార్టూన్ మాత్రమే పంపాలి!
- 300dpi లో స్కాన్ చేసి ఈ మెయిల్‌కి పంపండి– hasyanandampoteelu@gmail.com
- న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.
- ఫలితాల విషయాల్లో ఎలాంటి వాదోపవాదాలకు తావులేదు.
- ఫిబ్రవరి నెలలో విశాఖపట్నంలో బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది. వివరాలు ఫిబ్రవరి హాస్యానందం సంచికలో ప్రచురిస్తాం.

| | |
|---|---|
| మొదటి బహుమతి | –రూ.3,000/– |
| రెండవ బహుమతి | –రూ.2,000/– |
| 10 ప్రత్యేక బహుమతులు | –రూ.500/– |

**కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 10, జనవరి, 2021**


# Happy Birthday

## Shankar గారి రేఖాశీస్సులు



'జనవరి' లో పుట్టిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ
**జన్మదిన శుభాకాంక్షలు.** -హాస్యానందం


సత్యమూర్తి-జనవరి,1


గుత్తుల శ్రీనివాసరావు-జనవరి,2



అర్జున్-జనవరి,3


మల్లిక్-జనవరి,6


వాగ్దేవి-జనవరి,8


కృష్ణ కిషోర్-జనవరి,9



మోహన్‌కుమార్-జనవరి,10


వినోద్ కుమార్-జనవరి,12


సంతోష్ కొటం-జనవరి,12


మృత్యుంజయ-జనవరి,14


రాజశేఖర్‌రెడ్డి-జనవరి,14


కలిమిశ్రీ-జనవరి,21


బన్ను-జనవరి,29


పి.వి.రామశర్మ-జనవరి,31

(అక్షజ్ఞవారి 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' సౌజన్యంతో)

# 'జిలెటాలజీ'పై మొదటి జాతీయ సమావేశం





**నే**డు మధుమేహం సమస్య ఎంతగా ప్రబలిందో అందరికీ తెలిసిన విషయమే. ఈ సమస్య అవగాహన కోసం గత సంవత్సరం కథల, కార్టూన్ల పోటీలు నిర్వహించాము. మా ఆ ప్రయత్నానికి అద్భుతమైన స్పందన లభించింది.

అదే స్ఫూర్తితోనే ఈ యేడాది' చక్కెరకేళి' 'పేరడీ పాటల' పోటీ హాస్యానందం సౌజన్యంతో డాక్టర్ రామకుమార్‌గారు నిర్వహించారు.

మంచి మంచి పాటలు ఏంట్రీలుగా వచ్చాయి.

డయాబెటిస్ గురించి అవగాహన కల్పిస్తూ... జాగ్రత్తలు చెప్తూ రచించిన 10 పాటలను నిబంధనలకు లోబడి ఎంపిక చేయడం జరిగాయి.

పాల్గొన్న రచయిత రచయిత్రులకు అభినందనలు... విజేతలకు శుభాకాంక్షలు.




**డాక్టర్ రామకుమార్‌గారు** గుంటూరులో ప్రముఖ షుగరు వైద్య నిపుణులు.

డాక్టర్‌గారు షుగర్ వ్యాధి అవగాహన గురించి డయాబెటిస్ వాక్‌లు(walk), సైకిల్ ర్యాలీలు, లైట్ షోలు మరియు అనేక కార్య క్రమాలు గుంటూరు పరిసర ప్రాంతాలలో గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు.

ఈ యేడు డయాబెటిస్‌లో జిలెటాలజీపై 1 వ జాతీయ సమావేశాన్ని జూమ్ ప్లాట్‌ఫాంపై డిసెంబర్ 10 న డాక్టర్ రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ విజయవంతంగా నిర్వహించింది.

**మానసిక మరియు శారీరక దృక్పథం నుండి నవ్వు మరియు శరీరంపై దాని ప్రభావాలను అధ్యయనం చేయడం జిలోటాలజీ. ప్రత్యామ్నాయ వైద్యంలో చికిత్సా ప్రాతిపదికన దాని ప్రతిపాదకులు తరచూ నవ్వును ప్రేరేపించాలని సూచించారు.**

చాలా మంది సీనియర్ డయాబెటాలజిస్టులు మరియు ఎండోక్రినాలజిస్టులు డయాబెటిస్ మరియు హాస్యం గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. దీనిని ఆర్ఎస్ ఎస్‌డిఐ అధ్యక్షుడు డాక్టర్ భన్సీ సబూ ప్రారంభించారు. డాక్టర్ వి.వి.రామ కుమార్ జెలెటాలజీ అనే పదాన్ని వివరించారు. డయాబెటిస్‌కు సహాయక చికిత్సగా నవ్వు యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు.

డాక్టర్ మదన్ కటారియా నవ్వు గురువు ఆరోగ్యంలో నవ్వు చికిత్స గురించి మాట్లాడారు.

**–ఎడిటర్**

## 'చక్కెరకేళి' పాటలు...

గతేడాది నవంబర్ 14 వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా కథలు, కార్టూన్లు పోటీలు నిర్వహించాము.

షుగరువ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించి వారిలో పాజిటివ్ దృక్పథాన్ని కలిగించడానికి ఈ ఏడాది తెలుగు పేరడీ పాటల పోటీలు నిర్వహించాం.

మంచి పాటలు ఎంట్రీలుగా వచ్చాయి. అందరూ బాగా రాసారు. అయితే వ్యాధి గ్రస్తులు భయపడేట్లు పాటలు ఉండకూడదనే నిబంధనని పరిగణలోకి తీసుకుని బహుమతులు ఇవ్వడం జరిగింది.

ఈ పోటీకి సుమారుగా 50కి పైగా పాటలు తెలుగురాష్ట్రాలోంచే కాకుండా విదేశాల నుండి కూడా రావటం హర్షించదగ్గ విషయం. అందరూ వ్యాధిపైన చక్కటి అవగాహనతో పాటలు రాసారు. వారందరికీ కృతజ్ఞతలు.

**ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా...**

**డా॥మధుబిందు** M.D(OBG) FICOG

**డా॥సుధాకర్ పి.** Chif Medical Officer, Sankara Eye Hospital

**డా॥శ్రీనివాసరెడ్డి అల్లా.** MD-FACC Cardiologist, Dallas, Texas

వ్యవహరించారు. వారికి మా హృదయ పూర్వక ధన్యవాదాలు.

ఈ పోటీకోసం అన్నివిధాల సహకరించిన హాస్యానందం రాముగారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు.



**-డా॥ వి.వి.రామకుమార్,**
**Laughter Yogi**

**డా॥ వి.కమల**
**Smiling Dentist**

---

## చక్కెర 'కేళి'

**హాస్యానందం సౌజన్యంతో**
**రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ &**
**డాక్టర్స్ స్మైల్‌క్లబ్, గుంటూరు వారు నిర్వహించిన**

## షుగర్ వ్యాధి- పేరడీ పాటల పోటీలో
## 1000 రూపాయలు బహుమతి పొందిన పాట

'వెలుగు నీడలు' చిత్రంలోని 'పాడవోయి భారతీయుడా' పాటకు పేరడీ

**'జనశ్రీ' కుడికాల జనార్థన్, 91 9703275050**

**పల్లవి:** పాడకోయి బాధ గీతికా
పాడితీరవోయి బతుకు గీతికా... ॥పాడకోయి॥

**చరణం** నేడే ఆరోగ్యదినం రోగులకేల భయం
నేడే ఆరోగ్యదినం రోగులకేల భయం
నేడే శుభోదయం నీదే ఆనందం ఓ...ఓ...ఓ ॥పాడకోయి॥

**చరణం** మధుమేహం వచ్చెననీ పడకే వేసి
చతికిలపడగానే సరిపోదోయి ॥2॥
రోగనిరోధానికి సరివైద్యం పొంది
అదే అనుసరించుట ఆరోగ్యం నీకోయి
ఆపకోయి బతుకు గీతిక... ఆచరించవోయి వైద్య సూచిక
॥పాడకోయి॥

**చరణం** ఆరోగ్యం చెడినదనే బాధొక వైపు
అంతులేని ప్రాణభయం ఇంకొక వైపు ॥2॥
అధికబరువు ఆయాసం ఒంటికి బేజారు
అలమటించితే ప్రాణం ఇక పరారు
కాంచవోయి ఒంటి రుగ్మత... నిలువరించవోయి రోగ తీవ్రత ॥2॥
కాంచవోయి ఒంటి రుగ్మత.... ॥పాడకోయి॥

**చరణం** అలసినటుల అతిమూత్రం మనోవేదనలు
ఆకలిదాహాలు అనిపించిన నాడు ॥2॥
ప్రతి మనిషి సరివైద్యం చేసుకున్న నాడే ... ఏ... ఏ...
ప్రతి మనిషి సరివైద్యం చేసుకున్న నాడే ....
తన క్షేమం కొరకు శ్రద్ధ తీసుకున్ననాడే ...వ్యాధియే ప్రమాదకారకం
అది తొలగించుకొనుట సులభదాయకం ॥పాడకోయి॥

**చరణం** సకల పోషకాహారమే నీ ధ్యేయం
సర్వ జనుల ఆరోగ్యమే నీ లక్ష్యం ॥2॥
ఏక దీక్షతో ప్రతిన చేసిననాడే దేహానికి ఇక అమరయోగం
అందించునులే సుఖసంతోషం దేహానికి ఇక అమరయోగం
అందించునులే సుఖసంతోషం ఆ...హా...హా...హా.... ॥పాడకోయి॥




# ...ఫన్ ప్రశ్నలకు- సుదర్శనమ్ పంచ్ సమాధానాలు




Cartoons: Sangram



✦ ఇండస్ట్రీలో... మీరు 'చల్ల'బడ్డ సందర్భాలు... మీకు 'కాలిన' సందర్భాలు ఉన్నాయా ?

**ఎందుకు లేవూ...? మొదటిది నా రెమ్యునరేషన్ టి.డి.ఎస్. లేకుండా 'క్యాష్' ఇచ్చినప్పుడు...! రెండోది...క్యాష్ (బ్యాంకులో) లేకుండా 'చెక్' ఇచ్చినపుడు!**




✦ కామెడీ కరోనాకీ... కరోనా కామెడీకి... తేడా ఏంటి?

**మొదట్లో కామెడీగా అనుకున్న కరోనా... తర్వాత సీరియస్ అవడం...! సీరియస్ అయిన కరోనాని ఇపుడు కామెడీగా తీసుకోవడం! అద్సరే... ప్యార్ కరోనాకి... కరోనా ప్యార్‌కి... తేడా ఏంటో కొంచెం నాక్కూడ చెప్తారా?**




✦ బట్టతలగలవారు మేధావులంటారు... ఆ లెఖ్ఖన సంపూర్ణ బట్టతల గలవారో?

**ఇలా డొంక తిరుగుడుగా అడక్కపోతే... మీరు 'మహా మేధావులు' సుమీ అని నన్ను పబ్లిగ్గా ఆడిపోసుకోవచ్చుగా!**



✦ గోపికలు మీ గుడ్డలెత్తుకుపోతే...???

**సీన్ చెప్పకుండా... సవాల్(ప్రశ్న) చే(వే)స్తే ఎలా సారూ... ఒంటినున్నవా?... ఒడ్డునున్నవా?... చెప్పండి ముందు!**




✦ ఏడుపు - నవ్వు ఏకకాలంలో వచ్చిన సందర్భం...?

**సీన్లో చేసిన కామెడీకి సెట్లో అందరూ నవ్వినప్పుడు...! 'లెంగ్త్ ఎక్కువైంది... ఎడిటింగ్‌లో పోద్ద'ని... డైరెక్టర్ అక్క(ప్పు)డే చెప్పినప్పుడు!!**


✦ పొద్దుట.. నేనెవరు? అన్న స్వామీజీలు రాత్రిపూట అదెవత్తి అంటారట...?

**ట్రెండ్ మారింది, స్పీడ్ మారింది స్వామీ! ఆ స్వా'మీ'జీలు... మీ(నేను) వదిలిపెట్టి... ఇపుడు... ఈ పూట 'ఇదెవత్తి'... ఆ పూట 'అదెవత్తి' అని అంటున్నార్టా!**



✦ బోడిగుండు... మోకాలు... ఈ గొడవలేంటీ?


**'నాకూ'... 'మోకాలి'కి అలాంటివేం లేవే!...ఇద్దరి మధ్య అన్నప్పుడు... నన్నొక్కడినే అడిగితే ఎలా?... ఆ 'మోకాల్ని' కూడా అడగాలి కదా?!**





✦ నవ్వించుచు...తానవ్వక కవ్వించుచు... తిరుగువాడె కమెడియన్ – సుమతీ... వాట్ డు యు సే...???

**అలాంటి వాడిని...'మొగుడు' అంటారని విన్నానే!!**



✦ మీరు ఇంగ్లీష్‌లో చితకొట్టేస్తారట???

**ఇలా జనాంతికంగా చెప్పి... 'జనాన్ని' భయపెట్టి... 'జనజీవన' స్రవంతికి నన్ను దూరం చేయాలనుకోవటం భావ్యమా భరణీజీ!**




✦ మీరు యవ్వనంలో చేసిన చిలిప్పనికీ... ఇప్పుడు చేస్తున్న చిలిపి పనులకి... డిఫరెన్స్...?

**అవి 'లిప్'లకి సంబంధించినవి... ఇవి 'లిపి'కి సంబంధించినవి! అప్పుడు చిలిప్పనులకి 'టైం' లేదు... ఇప్పుడు ఆ చిలిప్పనులకి 'టైం' కాదు!!**







✦ నిజాయితీగా మీకున్న వ్య ....సనములు....?


**'నిజాయితీ' వల్లే... బొత్తిగా వ్య...సనాలు లేకుండా పోయాయి! నిఝం!... నిజం మీదొట్టు!!**

✦ సు'దర్శనం' అంటే మీరు చూసేదా... మీరు చూపించేదా?

**నేను చూపించకపోయినా... మీరు చూసేది!**

✦ మీరు ఒక్క రోజుప్రధాన మంత్రైతే... ఎవరితో 'ఢీ' కొడతారు?

**'పర్మినెంట్' గుండు ఉంది కదాని... 'సింగిల్ దే' పవరుంది కదాని...ఎవడ్ని పడితే వాడ్ని 'ఢీ' కొడితే... పగిలేది నాదే!... మీ(కేం)దేం పోద్ది మారాజా?!**






✦ సంసారం సాగరం అన్నారు... మరి సన్యాసం గరం... గరమా?...

**అయ్యో!... ఇంకా ఈదుతున్న వాణ్ణి... ముంచకండి! సన్యాసం పేరు చెప్పి మురిపించకండి... ఊరించకండి!!**

కొత్త సీరియల్ ప్రారంభం



# లక్కీఫెలో

జి. రవికిరణ్

**హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ ఆఫీస్. ఇన్నోవా ఒకటి సర్రున వచ్చి ఆగింది. స్పెషల్ ఆఫీసర్ రాజేష్ అందులోంచి దిగాడు.**

**బ్లూ జీన్స్ షర్ట్, ప్యాంట్‌లో టైట్ మజిల్స్‌తో బలంగా ఉన్నాడు.**

**లోపలకి వస్తూనే గాగుల్స్ తీస్తూ "ఏమన్నా చెప్పాడా" అడిగాడు.**

**"లేదు సార్. ఎంత కొట్టినా కొడుకు తెలియదనే చెబుతున్నాడు." సెల్యూట్ చేస్తూనే చెప్పాడు సబార్డినేట్.**

**చిన్నగా ఒక నవ్వు నవ్వాడు రాజేష్.**

**"చూసారా వాళ్ళ ట్రైనింగ్. మనమూ ఉన్నాం ఎందుకు? ఒకడు మా ఆవిడ ఫోన్ చేసింది ఇంటికెళ్ళాలి సార్ అంటాడు...ఇంకోడు మా అమ్మాయిని ట్యూషన్ దగ్గర దింపాలి సార్... మరొకడు అపార్ట్‌మెంట్ కొన్నాను సార్.....టైల్స్ వేయించాలి సార్.... ఇలా ఉద్యోగాన్ని సంసారంతో డామినేట్ చేసేస్తూ బతికేస్తున్నారు"**

"అదే మనోడు ఆ టెర్రరిస్టుల చేతికి చిక్కితే చెమటలు పట్టేస్తాయి. నా మొబైల్ నెంబర్. నా పెళ్లాం మొబైల్ నెంబర్‌తో సహా అన్నీ ఇచ్చేస్తాడు. వాడు 24 గంటల నుంచి నాన్ స్టాప్‌గా దరువేస్తున్నా నోరు మెదపటం లేదు నా కొడుకు...." అంటూనే ఆవేశంగా స్టిక్ తీసుకుని లోపలికి వెళ్లాడు.

లోపల మోకాళ్ళ మీద ఒకడిని కూర్చో బెట్టారు. చేతులు, కాళ్ళు తాళ్ళతో కట్టేసి ఉన్నాయి. కళ్ళు తెరవలేకపోతున్నాడు. నోటి నుంచి, ముక్కు నుంచి రక్తం కారుతోంది. చొక్కా లేని బాడీ బలంగానే కనపడుతోంది. వీళ్ళు కొట్టిన దెబ్బలకు ఎర్ర చారలు పడ్డాయి. మనిషి స్ట్రాంగ్‌గానే ఉన్నాడు. కాని ఫేస్‌లో మాత్రం ఏదో ఇన్నోసెన్స్ కనపడుతోంది.

లోపల కానిస్టేబుల్– "ఒరేయ్!... ఎందుకురా మాకు టెస్ట్ పెడుతున్నావు. ఆ ఎక్స్‌ప్రెషన్ మార్చి ఆ ఆపరేషన్ ఏంటో చెప్పరా బాబు... నీకేమో గాని మాకు దూల తీరిపోతోంది..." అన్నాడు అసహనంగా.

రాజేష్‌ను చూడగానే అలర్ట్ అయి సెల్యూట్ చేసాడు.

"మిస్టర్ కిషోర్!" పిలిచాడు రాజేష్.

బలవంతంగా కళ్ళుతెరిచి చూసాడు కిషోర్.

"మా టైమ్ వేస్ట్ చేయకు. ఏమీ చెప్పకపోతే నువ్వు కూడా మాకు వేస్టే. మేం కూడా ఒకే ఒక్క బుల్లెట్ వేస్ట్ చేసుకుని వెళ్లిపోతాం." అని ఆగి...

"నిన్ను లేపేసి..." అన్నాడు.

"సార్!... నిజంగా నాకేమీ తెలియదు సార్. నన్ను నమ్మండి!" దీనంగా అన్నాడు కిషోర్.

"నువ్వు అబద్ధం చెప్పినా కంప్యూటర్ చెప్పదురా! చూడు నువ్వు ఎంత డేంజరస్ ఆపరేషన్‌లో ఉన్నావో నీక్కూడా తెలియకపోవచ్చు. కాని కొన్ని వందల ప్రాణాలు పోతాయి... పిచ్చిగా ఆలోచించకుండా ఆ ఫైల్ ఓపెన్ చేసి ఇవ్వు!" అన్నాడు రాజేష్.

"సార్...నిజంగా తెలియదు సార్" మళ్లీ చెప్పాడు కిషోర్.

అసహనంగా దవడ బిగించి....స్టిక్‌తో ఒక్కటి పీకాడు రాజేష్.

అరిచే ఓపిక కూడా లేని కిషోర్ కిక్కురు మనలేదు.

"సార్! వీడి ఆఫీసు వాళ్ళు వచ్చారు సార్..." కానిస్టేబుల్ వచ్చి చెప్పాడు.

"సరే! వీడికి మంచినీళ్ళు తాగించండి" అని వాళ్ళ వంక చూసి– "తర్వాత ఇంకో రౌండ్ వేయండి" అన్నాడు రాజేష్.

బయటికి వచ్చాడు.

"సార్ వీళ్ళే" చూపించాడు కానిస్టేబుల్.

ఏంటన్నట్టు చూసాడు రాజేష్.

"సార్! నా పేరు అవినాష్, హెచ్ఆర్. ఈయన ప్రసాద్... ప్రాజెక్ట్ మేనేజర్!" పరిచయం చేసుకున్నారిద్దరూ.

"కూల్‌డ్రింక్ తెప్పించండి" అన్నాడు రాజేష్.

"అబ్బే ఫర్వాలేదు సార్" అన్నాడు అవినాష్.

"మీకోసం కాదు. నాకు" అన్నాడు సీరియస్‌గా రాజేష్.

ఆ మాటతో వెళుతున్న కానిస్టేబుల్ వెనక్కి తిరిగి చూసాడు.

రాజేష్‌కి వాడి అనుమానం అర్థమై–

"ముగ్గురికి తీసుకురాలే" అన్నాడు.

"సార్! కిషోర్ చాలా ఇన్నోసెంట్ సార్. అలాంటివాడు కాదు సార్!" అన్నాడు ప్రసాద్.

"అలాంటి వాళ్ళెప్పుడూ అలా ఉండరు" అన్నాడు సింపుల్‌గా రాజేష్.

"లేదు సార్....దాదాపు మూడేళ్ళ నుంచి మా ఆఫీస్‌లో చేస్తున్నాడు. ఎలాంటి రిమార్క్ లేదు సార్! వెరీ సిన్సియర్" అన్నాడు ప్రసాద్.

"మీరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లేగా" అడిగాడు రాజేష్.

అవునన్నట్లు తలూపాడు ప్రసాద్.

"మీ కంప్యూటర్లు తప్పు చెబుతాయా? మీకు తెలియకుండానే మీ కంప్యూటర్‌లో మెసేజ్‌లు నడుస్తాయా?!" అడిగాడు రాజేష్.

"లేదు కానీ...." నసిగాడు అవినాష్.

ప్రసాద్ అయితే తల దించుకున్నాడు.

కూల్‌డ్రింక్ వచ్చింది.

ముగ్గురికీ పోసి ఇచ్చాడు కానిస్టేబుల్.

"మీరు ముందు మీ సర్వర్ బ్యాకప్ ఇన్ఫర్మేషన్ ఉంటే అదివ్వండి. మాక్కావాల్సింది అందులో ఉందేమో మా వాళ్ళు వెతుకుతారు. ఇంకొక్కరోజు ఆగితే మీ కిషోర్ అలాంటివాడో,




ఎలాంటివాడో తేలుద్ది" ఇంక వెళ్ళండన్నట్లు చూసాడు రాజేష్.

ఇద్దరూ లేచి బయటికొచ్చారు.

వచ్చేటప్పుడు ఇంటరాగేషన్ సెల్ నుంచి అప్పుడే ఓ కానిస్టేబుల్ బయటికొస్తుండగా తలుపు తెరవడంతో వారికి కిషోర్ కనపడ్డాడు.

కిషోర్ సిట్యుయేషన్ చూసి ఇద్దరూ షాక య్యారు. కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి. రాజేష్ మొహం చూసి మళ్లీ ఏమనలేక వచ్చేసారు.

"అవినాష్! చూసారా కిషోర్ పరిస్థితి... అసలు ఎలా ఉండేవాడు సార్. వాడికి ఈ పరిస్థితి రావటం ఏంటి సార్! అసలేం అర్థం కావడం లేదు" అన్నాడు ప్రసాద్ బాధగా.




✦✦✦

పెద్ద ఆఫీస్ ఛాంబర్.

అందులో కిషోర్ సీరియస్‌గా ల్యాప్‌టాప్‌లో ఏవో చూస్తున్నాడు.

సూటు బూటు వేసాడు. టిప్‌టాప్‌గా ఓ ఐటీ కంపెనీ ఎండీలా ఉన్నాడు. పక్కనే మ్యాంగో జ్యూస్ ఉంది. దాన్ని అప్పుడప్పుడు సిప్ చేస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

ఇంతలో "మే ఐ కమిన్ సార్" స్వీట్ వాయిస్ వినపడింది.

"ఎస్!" అన్నాడు కిషోర్.

పిఏ మంచి అదిరిపోయే కాటన్‌శారీలో వచ్చింది.

ఒక్కసారిగా కిషోర్ కళ్ళు చెదిరాయి.

"ఏంటివాళ స్పెషల్?" అడిగాడు.

అప్పటికే మెలికలు తిరుగుతున్న పిఏ– "చెప్పుకోండి" అంది గోముగా.

"నాకెలా తెలుస్తుంది?" క్వశ్చన్‌మార్క్ ఫేస్ పెట్టాడు కిషోర్.

కోపంగా మొహం పెట్టి... మళ్లీ నవ్వుతూ– "నా బర్త్‌డే" అంది.

"ఓహో!...హ్యాపీ బర్త్‌డే" అన్నాడు కిషోర్.

"అంతేనా!" అంది పిఏ.

"లేదు. కుదిరితే కప్పు కాఫీ కూడా... చెప్పనా..." అన్నాడు కిషోర్.

"అదేంటి సార్! గిఫ్ట్ ఏమీ ఇవ్వరా?" అంది ఆశగా.

"ఓకే. ఇప్పుడే తెప్పిస్తా. ఏం తెప్పించను? వాచ్?" అన్నాడు కిషోర్.

సూటిగా కళ్ళల్లోకి చూస్తూనే కిషోర్ సీటు పక్కకు చేరింది పిఏ.

కిషోర్‌లో టెన్షన్ పెరిగిపోయింది.

గొంతు తడారిపోయింది. గుటక వేస్తూ అడిగాడు– "ఏంటి?"

"ఓ కిస్! ఓ డేట్...అలాంటివేమీ ఇవ్వరా?" అడిగింది పిఏ వయ్యారంగా.

కిషోర్ తెగ ఆనందపడిపోయాడు.

ఇంతలోనే ఏదో గుర్తొచ్చినవాడిలా.

"ఓకే ఓకే. అయినా అవి మీ ఆయన కదా ఇవ్వాల్సింది. ఇవ్వలేదా?" అడిగాడు అమా యకంగా.

అంతే పిఏకి వళ్ళు మండిపోయింది.

"ఒరేయ్! రొమాన్స్ చేయగలిగితే చెయ్. లేదంటే మూసుకో. నా సంగతులు నీకెందు కురా! షేక్ చేసిన థమ్సప్ బాటిల్ ఓపెన్ చేసి నురగ తాగే మొహం నువ్వూనూ" అంటూ కాలెత్తి ఒక్కటిచ్చింది.

అంతే కిషోర్ వెళ్లి కింద బొక్కబోర్లా పడ్డాడు.

"అమ్మో! కొట్టొద్దు. ఊరికే అడిగాను. మీ ఆయనిచ్చినా నేను కూడా ఇస్తాను... ప్లీజ్ కొట్టొద్దు!" అంటూ అరిచాడు.

ఈసారి మళ్లీ గట్టిగా ఒక్కటిచ్చింది.

"వద్దు! వద్దు!! కొట్టొద్దు..." అంటూ దండం పెట్టాడు.



ఎదురుగా మహేష్ కనిపించాడు.

ఒక్కసారి నిద్రమత్తు వదిలింది కిషోర్‌కి.

"ఏంట్రా నువ్వా కొట్టింది?..." అడిగాడు కిషోర్.

"మరి. ఎనిమిది దాంటిది. నిద్ర లేవకుండా ఆ కేకలేంట్రా?!" అరిచాడు మహేష్.

అది కలని అర్థమయ్యింది కిషోర్‌కి.

పక్కనే కూర్చున్న మహేష్ నవ్వుతూ అడిగాడు- "ఏంట్రా డ్రీమ్‌లో ఉన్నావా?"

అవునంటూ తలూపుతూ సిగ్గుపడ్డాడు కిషోర్.

"అబ్బా! నీ సిగ్గు సింగపూరెళ్ళ. అయినా కొట్టొద్దు అంటున్నావేంట్రా.... కొంపదీసి కేసు దగ్గరకు వెళ్లి డబ్బులు లేవని క్రెడిట్ అడిగావా?" అన్నాడు మహేష్.

"ఛీ! కేసేంటి...నీలాగా నేనేం తిరగను... అయినా అన్నీ నీకు చెప్పాలా?" కోపంగా అని లేచి బాత్‌రూమ్‌లోకి వెళ్లిపోయాడు కిషోర్.

"కలలో అమ్మాయొస్తే ముద్దులు పెట్టాలి గాని ఈ గుద్దులు ఏంట్రా బాబూ?" పకపకా నవ్వుతూ అన్నాడు మహేష్.

'వీడు మారడు. మాన్యుఫ్యాక్చరింగ్ డిఫెక్ట్. బ్రహ్మను పిలిచి వీడి బుర్రలో ఒంట్లో ఓఎస్ మారిస్తే గాని బాగుపడడు' అనుకుంటూ లేచి ఐరన్‌బాక్స్ తీసుకుని బట్టలు ఐరన్ చేసుకోవడం మొదలెట్టాడు.

ఇంతలో 'ఐ వాన్నా ఐ వాన్నా ఫాలో ఫాలో' అంటూ మహేష్ ఫోన్ మోగింది.

"ఏంటిది ఇంత పొద్దున్నే చేసింది. అవుటింగ్ అంటూ తెగ దొబ్బేస్తోంది' అనుకుంటూ ఫోనెత్తాడు.

"ఏంటీ అప్లయ్ చేయకుండానే గ్రీన్‌కార్డు వచ్చినట్లు ఇలా ఫోన్ చేసావేంటి" అన్నాడు.

"అదే రేపు సాటర్‌డే.... చెప్పాగా! సాగర్ వెళ్దామని మళ్ళీ మర్చిపోతావేమోనని" అంది అవతలి నుంచి అమ్మాయి.

"హేయ్....హ్యాపీ న్యూ ఇయర్ ఎవరైనా మర్చిపోతారా" అన్నాడు.

"అదేంటి?"

"నీతో సాగర్‌కెళితే నా లైఫ్‌లో న్యూ ఇయర్ స్టార్ట్ అయినట్లేగా" అన్నాడు మహేష్. **(సశేషం)**

## చక్కెర 'కేళి'



హాస్యానందం సౌజన్యంతో
**రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్‌క్లబ్, గుంటూరు వారు నిర్వహించిన**

### షుగర్ వ్యాధి- పేరడీ పాటల పోటీలో
### 1000 రూపాయలు బహుమతి పొందిన పాట

'మాయాబజారు' సినిమాలోని 'వివాహ భోజనంబు...' పాటకు పేరడీ

**-సునీత మైనేని, 9833153299**

**పల్లవి:** అహహ్హా హహ్హా హా... ఆరోగ్య భోజనంబు...
అహ్హాహ్హా హహ్హా హహా... ఆరోగ్య భోజనంబు...
ఆనంద వంటకంబు... ఇయ్యాల మంచి విందు
ఒహోహ్హో నాకె ముందు..! **॥ఆరోగ్య భోజనంబు....॥**

**చరణం:** ఔరౌరె కాయగూర... అయ్యారె ఆకుకూర
ఔరౌరె కాయగూర... అయ్యారె ఆకుకూర
ఓహ్హోరె పప్పుచారు... అహ్హహ హోహ్హ హహా
ఈయెల్ల నాకె చెల్ల.... **॥ఆరోగ్య భోజనంబు....॥**

**చరణం:** భళీరె పండులందు...నారింజ పండు ముద్దు
భళీరె పండులందు...నారింజ పండు ముద్దు
భలే జిలేబి వద్దు..... అహ్హహ హోహ్హ హహా
ఈయెల్ల నాకె మితము... **॥ఆరోగ్య భోజనంబు....॥**

**చరణం:** మరూరె శనగలున్నూ, పప్పుల్ల, మురమరాలూ....
భళారె శనగలున్నూ, పప్పుల్ల, మురమరాలూ...
వహ్హారే మొలకగింజల్...అహ్హహ హోహ్హ హహా
ఈయెల్ల నాకె చాలు... **॥ఆరోగ్య భోజనంబు....॥**

**చరణం:** మజాగ కాలి నడక... కాసింత సేపు యోగా
మజాగ కాలి నడక... కాసింత సేపు యోగా
ఆరోగ్యరక్ష నాకు... అహ్హహ హోహ్హ హహా
ఈయెల్ల చేయ నేను.. పరారు అవును షుగరు
పరీక్షలెల్ల చేయ...తనువెల్ల పుష్టిగుండు
ఇక భయమనేది చెల్లూ... అహ్హహ హోహ్హ హహా
**॥ఆరోగ్య భోజనంబు....॥**

# తెలుగులో హాస్యాన్ని నిలబెట్టేది ప్రధానంగా కార్టూనిస్ట్‌లే!

**తెలుగు వారి ఆహ్లాద రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి పేరు వినని వారుండరు. పుస్తకపఠనం ఆసక్తి ఉన్నవారు ఆయన నవలలు చదవని వారూ ఉండరు! హాస్యం, సోషల్, డిటెక్టివ్, క్రైమ్ అండ్ సస్పెన్స్, ఫేంటసీ, రొమేన్స్, లవ్, ఆధ్యాత్మికం... ఇలా విభిన్న నవలలు రాసారు. రచనా వ్యాసంగంలో గోల్డెన్ ఇయర్ సందర్భంగా ఆయన హాస్యరచనల గురించి ఆయన మాటల్లోనే తెలుసుకుందాం!**

✦ **మీరు రాసిన మొదటి కామెడీ నవల?**

**లూపికారాణి.** నేను రాయడం మొదలు పెట్టిన తొమ్మిదేళ్ళకి దీన్ని హాస్యప్రభ మాస పత్రికలో పది నెలలు సీరియల్‌గా రాసాను.

✦ **రేపటి కొడుకు కామెడీ నవల కాదా?**


కాదండి. 1975లో రాసిన రేపటి కొడుకు కుటుంబ నేపథ్యంలో సాగే సీరియస్ నవలే అయినా, అవకాశం గల చాలా సన్నివేశాల్లో కామెడీని రాసాను. తప్ప ఇది కామెడీ నవల కాదు.

✦ **లూపికారాణి తర్వాత రాసిన కామెడీ నవల?**

పెద్దలకు మాత్రమే. ఇది నేను రాసిన ముప్ఫయ్యవ నవల.

✦ **ఇటీవల హాస్యానందంలో సీరియల్‌గా రాసిన 'సుందరి-సుబ్బారావు' అనే హాస్య నవలకి ప్రేరణ ఏమిటి?**

వైవాహిక జీవితమే దీనికి ప్రేరణ. ప్రతీ వారి జీవితంలో పెళ్లి ఓ భాగం. పాఠకురాళ్ళు భార్యపాత్రలో, పాఠకుడు భర్త పాత్రలో ఐడెంటిఫై అవుతారనే నమ్మకంతో దీన్ని రాసాను.




✦ **ఇంతదాకా ఎన్ని కామెడీ నవలలు రాసారు?**

ఇరవై రెండు. ఇరవై రెండోది జనవరి 2021లో విడుదల కాబోతోంది.

✦ **మీరు రాసిన కామెడీ నవలల్లో ఏది ఎక్కువ ప్రాచుర్యం పొందింది?**

మీకు నా కామెడీనవల ఏదైనా గుర్తుందా?

✦ **ఉంది. చంటబ్బాయ్, కల్నల్ ఏకలింగం ఎడ్వెంచర్స్.**

ప్రాచుర్యం పొందినవి పాఠకులకి ఇలా గుర్తుండిపోతాయి. చంటబ్బాయ్, రెండు రెళ్ళు ఆరు సినిమాలుగా రాబట్టి చాలామంది పాఠకులు గుర్తుంచుకున్నారు.

✦ **మీకు నచ్చిన మీ కామెడీ నవల?**

వినాయకరావు పెళ్లి, ష్ గప్‌చుప్, వెడ్డింగ్ బెల్స్. ఈ మూడు రాయడానికి ఎక్కువ మానసిక పరిశ్రమ చేయాల్సి వచ్చింది.

✦ **మీరు కామెడీ కథలు కూడా రాసారా?**



రాసాను. ఇండియా టు డే లో వచ్చిన చవక ప్రయాణం ఎక్కువమందికి నచ్చిన కథ.

✦ **మీరు జోక్స్ బుక్స్ రాసారా?**

చాలా... కొంటె ప్రశ్నల పుస్తకం, సరదా ప్రశ్నల పుస్తకం, ప్లేబోయ్ ప్రశ్నల పుస్తకం. ఈ మూడు సంకలనాల్లో ప్రశ్న, జవాబులే జోక్స్‌లా ఉంటాయి. ఇంకా జోకులాష్టమి, డ్రింకింగ్ జోక్స్, నేడే నవ్వండి, చిరునవ్వుకి చిరునామా, స్మైల్ ప్లీజ్, హాస్యాభిషేకం, నవ్వుల రవ్వలు, చిద్విలాసం అనే జోక్స్ బుక్స్... వెలువరించాను.

✦ **మీ జీవితంలో జరిగిన హాస్య సన్నివేశాన్ని ఏ నవల్లోనైనా ఉపయోగించారా?**

నాతిచరామి అన్న నవలలో ఆ సంఘటన రాసాను.

✦ **మీకు ఇష్టమైన హాస్యనటులు ఎవరు?**

సంపాదకుల్లో, పబ్లిషర్స్‌లో, పాఠకుల్లో చాలామంది ఉన్నారు. మీ ప్రశ్న సినిమాకి సంబంధించినదైతే ఒక్క మాడా తప్ప అందరు హాస్య నటులు. హీరోల్లో నచ్చడం, నచ్చక పోవడం ఉండచ్చు కాని, హాస్య నటుల్లో సాధారణంగా ఇలా ఒక్కర్నే అభిమానించడం ఉండదు. కారణం వాళ్ళు నవ్వించిన తాలూకు జ్ఞాపకాలు మనలో స్థిరంగా గుర్తుండడమే. మా తరంలో రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం. తర్వాత తరాల్లో రాజబాబు, పొట్టి ప్రసాద్, వేలు, వీరభద్రరావు, బ్రహ్మానందం, యం.ఎస్. నారాయణ, ఏవియస్. నాకు తెలిసి ఈ హాస్య నటుల్ని అంత అభిమానిస్తారు.

✦ **మీకు నచ్చిన హాస్యచిత్రాలు?**

వద్దంటే డబ్బు, పక్కింటి అమ్మాయి, గోపాలరావుగారి అమ్మాయి, యముడికి మొగుడు, అహ నా పెళ్ళంట, శ్రీవారికి ప్రేమ లేఖ, విజయావారి మాయాబజార్‌తో సహా అన్ని కామెడీ చిత్రాలు.

✦ **ఇంగ్లీష్‌లో?...**

యు.కె. సినిమాలు, ఆన్ ది బీట్, ఏ స్టిచ్చింగ్ ఇన్ టైమ్ – బ్రిటిష్ హాస్యనటుడు నార్మన్ విజ్‌డమ్ నటించిన అన్ని చిత్రాలు. హాలీవుడ్‌లో నట్టీ ప్రొఫెసర్ – జెర్రీ లూయిస్ అన్ని సినిమాలు. ఇఫ్ ఇటీజ్ ట్యూజ్‌డే, ఇట్ మస్ట్ బీ బెల్జియమ్, బ్యుయోనా సెరా, మిసెస్ కేంప్‌బెల్–ఇంగ్లీష్‌లో తెలుగులో కన్నా కామెడీలు చాలా ఎక్కువ.

✦ **నిత్యజీవితంలో మీరు హాస్యంగా ఉంటారా?**

లేదని మా ఆవిడ అంటుంది.

✦ **తెలుగువారిలో హాస్యప్రియత్వం తక్కువ అని నేనంటే, మీరేమంటారు?**

అవునంటాను. నేడు హాస్యానందం మాత్రమే ఏకైక హాస్యపత్రిక. గతంలో కూడా ఇలా ఒకే హాస్యపత్రిక వెలువడుతుండేది. ఒకప్పుడు జోకర్, ఆ తర్వాత హాస్యప్రభ, ఆ తర్వాత హాస్యప్రియ, హాసం... ఇప్పుడు హాస్యానందం. దినపత్రికల్లో అన్ని ప్రత్యేక ఫీచర్స్ ఉన్నా హాస్యానికి పేజీ లేదు. హాస్య వారపత్రిక ఇంతదాకా చూడలేదు... కాని తెలుగువాళ్ళు పత్రిక తిరగేస్తే మాత్రం ముందుగా చూసేది కార్టూన్లే. కాబట్టి తెలుగులో హాస్యాన్ని నిలబెట్టేది ప్రధానంగా కార్టూనిస్టులనే చెప్పాలి.



✦ **మీకు ఇటీవల బాగా నచ్చిన కార్టూన్?**

మున్ముందు శీర్షికలో చంద్ర గీసిన కార్టూన్. పురావస్తు శాఖ కార్టూన్ (ఇది మే 2020 హాస్యానందంలో వచ్చినది. దీన్ని మీరు మళ్ళీ చూడచ్చు). ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రికలో 1960లలో సత్యమూర్తి రాసిన చదువుల్రావు అనే కార్టూన్స్.

✦ **మీకు నచ్చిన కార్టూనిస్టులు?**

బాపు, చంద్ర, జయదేవ్, రాగతిపండరి, సత్యమూర్తి, రామకృష్ణ, మల్లిక్, సరసి, బాచి, ఇంకా కామేష్, హరగోపాల్, బన్ను, ఏవియం, లేపాక్షి, వినోద్, టి.ఆర్.బాబు లాంటి మన హాస్యానందం కార్టూనిస్టులు అందరూ.

✦ **పొలిటికల్ కార్టూన్స్‌లో?**

అందరికీ నచ్చే ఈనాడు శ్రీధర్ కార్టూన్స్, పాపా, జావేద్‌లవి కూడా. ఇంత దాకా ప్రశ్నలు మీరడిగారు. నేనొకటి అడగనా?

✦ **అడగండి.**

తెలుగు సినిమాల్లో మీకు నచ్చిన రెండు మూడు హాస్య సన్నివేశాలు చెప్తారా?

✦ **మిస్సమ్మలో ఎన్‌టిఆర్‌కి దాహం వేసిన సన్నివేశం, రెండు రెళ్ళు ఆరులో రెస్టారెంట్‌లో తెలుగు రాని చైనీస్ సర్వర్ సన్నివేశం.**

**మీకు నచ్చినవి రెండు చెప్తారా?**

విజువల్‌గా అహ నా పెళ్ళంటలో కోట శ్రీనివాసరావు, వేలాడదీసిన కోడి సన్నివేశం, డైలాగ్ పరంగా సుత్తి వీరభద్రరావు వివాహ భోజనంబు సినిమాలో గుక్క తిప్పుకోకుండా చెప్పిన డైలాగ్ –ఏ ఏ ఊళ్ళు తిరిగారో తెలుసా హైద్రాబాద్, అహమ్మదాబాద్, ఫకీరాబాద్....

✦ **హాస్యంతోపాటు మీరింకా ఏ సబ్జెక్ట్స్ రాసారు?**

సోషల్, డిటెక్టివ్, క్రైమ్ అండ్ సస్పెన్స్, ఫేంటసీ, రొమేన్స్, లవ్, ఆధ్యాత్మికం, భక్తి మొదలైనవి.

✦ **వీటిలో మీకు ఏ సబ్జెక్ట్ ఎక్కువ ఇష్టం?**

క్రైమ్ అండ్ సస్పెన్స్, ఆధ్యాత్మికం.

✦ **అంటే కామెడీ ఇష్టం లేదా?**

నేను రాసిన 107 నవలల్లో 25% కామెడీ నవలలే. ఆధ్యాత్మిక నవల అంతఃప్రేరణ లేకుండా, కామెడీలు పాఠక ప్రేరణ లేకుండా రాయలేను.

✦ **మాకు సమయం కేటాయించి ఇంటర్వ్యూ ఇచ్చినందుకు థాంక్స్ అండీ. రచనా వ్యాసంగంలో మీ గోల్డెన్ జూబ్లీ ఇయర్ సందర్భంగా మీకు అభినందనలు....**

నేను మరిన్ని రచనలు చేయాలని మీరు అభినందించబోతున్నందుకు థాంక్స్ ఇన్ అడ్వాన్స్. నా రచనలని ఆదరిస్తున్న హాస్యానందం ఎడిటర్ శ్రీ రాముకి, పాఠకులకి కూడా నా కృతజ్ఞతలు.

**–రాము.పి**



# సర్‌నేమ్

డాక్టర్ ఫణి చక్రవర్తి
9581572066

సంవత్సరం : **2282**

**అది హైదరాబాద్‌లో పేరు మోసిన ఇంటర్నేషనల్ స్కూల్. విద్యార్థుల అడ్మిషన్స్ కోసం పేరెంట్స్‌తో ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. ఎనిమిదేళ్ళ కొడుకు రాహుల్‌తో కలిసి మనోజ్ ప్రిన్సిపాల్ ఎదురుగా కూర్చుని ఉన్నాడు.**

**ప్రిన్సిపాల్ గారికి దాదాపు అరవై ఏళ్ళు ఉంటాయి. ఆయన రాహుల్ సర్టిఫికేట్స్ చూస్తూ మనోజ్‌ని అడిగారు.**



"ఏ క్లాసులో అడ్మిషన్ కోసం వచ్చారు?"

"ఫోర్త్ క్లాసులో సార్!" చెప్పాడు మనోజ్.

"వాట్ ఈజ్ యువర్ నేమ్?" అని ప్రిన్సిపాల్ అబ్బాయిని అడిగారు.

"రాహుల్ సర్!" జవాబు చెప్పాడు రాహుల్.

"ప్లీజ్ టెల్ మి యువర్ కంప్లీట్ నేమ్" ప్రిన్సిపాల్ అడిగారు.

"AChDKKPPVMRV రాహుల్ సర్" చెప్పాడు రాహుల్.

"ఇంత పెద్ద ఇంటి పేరా?!!!" షాకయ్యాయి అడిగారు.

"అది తెలియాలంటే మీరు కొన్ని తరాలు వెనక్కి వెళ్ళాలి. మీరు వింటానంటే చెప్తాను" అని దిగులుగా అన్నాడు మనోజ్.

ప్రిన్సిపాల్ గారికి ఆసక్తి పెరిగింది.

"చెప్పండి. చాలా టైమ్ ఉంది. ఈ ఇంటర్వ్యూలు ఎప్పుడూ ఉన్నవే" అన్నారు.

మనోజ్ గతంలోకి వెళ్తున్నాడు.

✦✦✦

**సంవత్సరం : 2009**

అఖిల ఫ్రెండ్స్‌తో కలిసి ఐమేక్స్‌లో సినిమా చూస్తోంది. అందులో హీరోయిన్, హీరోతో ఆర్గ్యూ చేస్తోంది.

"పెళ్లి అయిన తర్వాత మా నాన్న పేరు నా పేరులో ఉంటుంది."

దానికి హీరో– "అదేంటి? పెళ్లైన తర్వాత నా పేరు... మా ఇంటి పేరు వస్తాయి కదా నీకు?" అన్నాడు.

అంతే వాళ్లిద్దరి మధ్య ఫైట్ మొదలయ్యింది.

సినిమా చూస్తున్న అఖిల రక్తం వేడెక్కింది.

'ఆడవాళ్ళు పెళ్లి అయిన తర్వాత ఎందుకు ఇంటి పేరు మార్చుకోవాలి? నేను ఆరునూరైనా పెళ్లి అయిన తరువాత ఇంటి పేరు మార్చు కోను!!!' అని మనసులో శపథం చేసింది.

కొన్ని నెలలు గడిచాయి.

రాజేష్‌తో అఖిలకి పెళ్లిచూపులు జరుగుతున్నాయి.

"నేను పెళ్లికొడుకుతో కొంచెం మాట్లాడాలి" అని అఖిల అడిగింది.

"ఓకే" అన్నారు పెద్దలు.

ఓ గదిలో ఇద్దరూ కూర్చున్నారు.

"నాకు కొన్ని డిమాండ్స్ ఉన్నాయి" చెప్పింది అఖిల.

"చెప్పండి!" అన్నాడు రాజేష్.

"పెళ్లి అయిన తరువాత నా ఇంటి పేరు మారదు. ఇది మీకిష్టం అయితేనే పెళ్ళి జరుగుతుంది!" అని తెగేసి చెప్పింది.

అబ్బాయికి పెళ్ళి అవడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో రాజేష్‌కి తలాడించక తప్పలేదు.

"కాని ఒక సందేహం.... ఏమనుకోరుగా!" నసిగాడు రాజేష్.

"అడగండి!" అంది అఖిత.

"ఆడవాళ్ళకి అన్యాయం జరుగుతోంది అని ఇంటి పేరు మార్చుకోము అన్నారు. కాని మీరు ఉంచుకోవాలనుకున్నది మీ నాన్నగారి ఇంటి పేరు గాని, అమ్మగారిది కాదు కదా!... మరి మీ అమ్మగారి ఇంటి పేరు మీరు ఎందుకు కంటిన్యూ చేయట్లేదు?" అని అడిగాడు రాజేష్.

అఖిలకు ఏం చెప్పాలో అర్థం కాలేదు.

ఆలోచనలో పడింది.

## చక్కెర 'కేళి'



హాస్యానందం సౌజన్యంతో

**రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్‌క్లబ్, గుంటూరు వారు నిర్వహించిన**

## షుగర్ వ్యాధి– పేరడీ పాటల పోటీలో

## 1000 రూపాయలు బహుమతి పొందిన పాట

'అలా వైకుంఠపురంలో' సినిమాలోని 'సామజ వరగమనా...' పాటకు పేరడీ

**-కాకరపర్తి సుబ్రహ్మణ్యం, 9848297711**

**పల్లవి:** నీ మదిని పట్టుకు వదలనన్నది పోదే ఆ భయమూ
ఆ చక్కెరనల్లా తినకుతినకు భయమేలేదసలు
నీ మదిని పట్టుకు వదలనన్నది పోదే ఆ భయమూ
ఆ చక్కెరనల్లా తినకుతినకు భయమే లేదసలు
నీ కాళ్ళకు కావాలి శ్రమయే కదలికలా ఆ నడక
నువ్వు నడుస్తువుంటే ఎగిరి వ్యాధి పోయెనే అసలు
మీ డాక్టరు గారికి చూపించుకుంటు తింటే నువ్‌మందులు
నువ్వు ఆపెస్తే ఎలా తగ్గించమంటె నిక్రష్టపు కలకలలు
శారీరక శ్రమవలనా...ఆరోగ్యమెంతొ తెలుసా
పడవమీద పడకలాగ కదిలి పోద తపన
శారీరక శ్రమవలనా...ఆరోగ్యమెంతొ తెలుసా
పడవమీద పడకలాగ కదిలిపోద తపన
నీమదిని పట్టుకు వదలనన్నది పోదే ఆ భయమూ
ఆ చక్కెరనల్లా తినకుతినకు భయమే లేదసలు

**చరణం:** జీవనరాగమా...జీవిత మధురిమా
అది అదుపులోన అడుగుపడిన వైద్యులవరమా
చక్కెరమానుమా...చక్కగ వుండుమా
ఎన్నెన్ని తిన్న తగ్గమంటె తగ్గగతరమా
అరె: మధుమేహమెవచ్చినా...ఆ వ్యాధే ముదిరినా
కదలవా....మెదలవా....భాయీ
ఎంతో భయమేసినా...ఇంతేనా అంటివా
మనసునీటు మనిషివైన మంచిని వినుమా
శారీరక శ్రమ వలనా... ఆరోగ్యమెంతో తెలుసా
పడవమీద పడకలాగ కదలిపోద తపన **॥శారీరక॥**
నీమదిని పట్టుకు వదలనన్నది పోదే ఆ భయమూ
ఆ చక్కెరనల్లా తినకుతినకు భయమే లేదసలు **॥నీ కాళ్ళకు కావాలి॥**

ఏమైతేనేమి... ఆకులు రాజేష్‌కి, బోదె అఖిలతో పెళ్లి అయిపోయింది.

అఖిల ఇంటి పేరు– 'ఆకులు బోదె' అయి పోయింది.

పూర్తిపేరు 'ఆకులు బోదె అఖిల'.

వారికి ఒక కొడుకు 'ఆకులు అరుణ్'.

✦✦✦

**సంవత్సరం : 2039**

అరుణ్‌కి సారికతో పెళ్లిచూపులు జరుగు తున్నాయి.

సారిక, అఖిలని "మీ అబ్బాయితో పర్స నల్‌గా మాట్లాడాలి" అని అడిగింది.

ఇంతలోనే "కాదు, ఇక్కడే అందరిముందే మాట్లాడుతాను" అని అంది.

"చెప్పండి" అని అరుణ్ అన్నాడు.

సారిక గొంతు సవరించుకుని–

"నేను చాలా అభ్యుదయభావాలు ఉన్న దాన్ని. పెళ్లి అయిన తరువాత నాకు ఇంటిపేరు మార్చుకోవడం ఇష్టంలేదు. మా ఇంటి పేరే నాకు కంటిన్యూ అవుతుంది. మీకు ఇష్టం లేక పోతే ఈ పెళ్లి జరగదు" అని చెప్పింది.

వింటున్న అఖిలకి ఎక్కడో, ఏదో బాధ కలిగింది.

"మీ ఇంటి పేరు అంటే... మీ నాన్నగారి ఇంటి పేరా లేక మీ అమ్మగారి ఇంటిపేరా" అని అరుణ్ అడిగాడు.

సారిక కొంచెం ఆలోచనలో పడింది.

అఖిలకి సినిమా మళ్లీ చూస్తున్నట్టు అనిపి స్తోంది.

ఇంతలోనే సారిక మళ్లీ చెప్పింది.

"నా ఇంటిపేరు నాకు మాత్రమే కంటిన్యూ అవడం కాదు... నా పిల్లలకి కూడా రావాలి!"

అఖిలకి కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి.

టీవీ సీరియల్‌లో పాత్రల్లా మగవాళ్ళం దరూ సైలెంట్‌గా ఉన్నారు.

ఆకులు అరుణ్‌కి, చెట్టు సారికతో పెళ్ళి అయిపోయింది.

సారిక పేరు 'ఆకులు చెట్టు సారిక' అయి పోయింది.

వారికి ఒక కొడుకు 'ఆకులు చెట్టు ఆర్య'.

✦✦✦

**సంవత్సరం : 2066**

'ఆకులు చెట్టు ఆర్య' పెళ్లిచూపులు 'దుంప గీత' తో జరుగుతున్నాయి.

మళ్లీ అదే కథ.

పెళ్లి జరిగిపోయింది.

గీత పేరు "ఆకులు చెట్టు దుంప గీత" అయి పోయింది.

వాళ్ల కొడుకు గౌరవ్‌కి కూడా అదే ఇంటి పేరు వచ్చింది.

✦✦✦

**సంవత్సరం : 2092**

అదే కథ. ఇంటి పేరు మార్చుకోను అని అమ్మాయి గొడవ, అత్తగారు తన గతం మర్చి పోయి బాధపడడం, మగవారు సైలెంట్‌గా ఉండడం, అయినా పెళ్లి జరిగిపోవడం జరి గాయి.

"ఆకులు చెట్టు దుంప గౌరవ్‌కి 'కొమ్మ సింధూజ'తో పెళ్లి జరిగింది.

వారికి ఒక కొడుకు. "ఆకులు చెట్టు దుంప కొమ్మ రోహిత్".

✦✦✦

**సంవత్సరం : 2118**

రోహిత్ పెళ్లిచూపులు 'కాయ మోనిక' తో జరుగుతున్నాయి.

సింధూజ కాబోయే కోడలు ఏ షరతులు పెడుతుందో అని చూస్తోంది.

మోనిక గొంతు సవరించుకుంది.

"నేను పెళ్లి చేసుకున్న తరువాత ఇంటిపేరు మార్చుకోను" అంది.

రోహిత్ ముఖంలో ఎటువంటి భావాలు లేవు. అతనికి తన వంశచరిత్ర తెలుసు.

ఇంతలోనే మోనిక అంది.

"ఇంకొక షరతు. మన పిల్లలకి కేవలం మీ గోత్రమే కాదు, మీది మాది ఇద్దరి గోత్రాలు ఉండాలి."

అందరూ కొయ్యబారిపోయారు. కాని ఏమీ మాట్లాడలేని పరిస్థితి. రోహిత్ పెళ్లి మోనికతో జరిగిపోయింది. వారికి ఒక కొడుకు.

'ఆకులు చెట్టు దుంప కొమ్మ కాయ అభయ్'. గోత్రాలేమో రెండు. కలికాలం!!

✦✦✦

**సంవత్సరం : 2144**

అభయ్ పెళ్లిచూపులు 'పువ్వు శరణ్య'తో జరుగుతున్నాయి. అదృష్టం కొద్దీ అందరూ ఫుల్ క్లారిటీతో ఉన్నారు.

పెళ్లి తరువాత ఇంటి పేరు, గోత్రం యథా విధిగా అమ్మాయికి కంటిన్యూ అయ్యాయి.

ఎన్నో తరాలు ఇదే జరుగుతూ వచ్చింది.

✦✦✦

**సంవత్సరం : 2282 (ప్రస్తుతం)**

రాహుల్, మనోజ్ దీనంగా కూర్చుని ఉన్నారు.

"ఇప్పుడు నీ పూర్తి పేరు, గోత్రం చెప్పు" అని ప్రిన్సిపాల్ గారు అడిగారు.

"సర్ నా పూర్తి పేరు 'ఆకులు చెట్టు దుంప కొమ్మ కాయ పువ్వు పండు వేరు మొగ్గ రెమ్మ విత్తు రాహుల్' చెప్పాడు అబ్బాయి.

"మా గోత్రమేమో కౌండిన్య భారద్వాజ శ్రీవత్స హరితస బాదనారాయణ అగస్త్య అంగీ రస మైత్రేయ..." చెప్పాడు తండ్రి.

ప్రిన్సిపాల్ గారు దీర్ఘంగా ఆలోచించారు.

"దురదృష్టం కొద్దీ పిల్లలు సంప్రదాయాన్ని ఎదిరించడమే అభ్యుదయవాదం అనుకుంటు న్నారు. సమాజం పూర్తిగా సంప్రదాయంగా ఉన్నా బావుంటుంది. లేదా పూర్తిగా హేతు వాదంగా ఉన్నా బావుంటుంది. సగం సగం ఉండడం వల్లే ఈ పరిస్థితి. డిమాండ్ ఉన్న వాళ్లు ఇంకా ఎక్కువ డిమాండ్ చేస్తారు... సరే! మీ అబ్బాయికి మా స్కూల్‌లో సీటు ఇస్తు న్నాను. ఇంకా మీ కథలో ఏమైనా సమస్యలు ఉన్నాయా?" అని ప్రిన్సిపాల్ గారు అడిగారు.

"అసలు పెద్ద సమస్య ఇక్కడే ఉంది సార్" అన్నాడు మనోజ్.

"ఏంటది?" ప్రిన్సిపాల్ అడిగారు.

"మా ఇంటి పేర్లలో ఏ ఒక్కరి ఇంటిపేరు ఉన్నవారితో గాని, మా గోత్రాలలో ఏ ఒక్క గోత్రం ఉన్నవారితో గాని మా అబ్బాయి పెళ్లి చేయకూడదు. వాళ్ళందరూ వీడికి సోదరి వరుస అవుతారు. వీడికి అమ్మాయిని ఎలా వెతకాలో ఏమిటో..." దీర్ఘంగా నిట్టూర్చాడు మనోజ్.

ప్రిన్సిపాల్ గారు స్పృహ తప్పారు.

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

హాస్యానందం




బుక్‌స్టాల్ వద్ద నిద్రమానుకుని నిరీక్షించకండి...
హాస్యానందంకి చందాదారులుగా చేరండి!
పత్రిక సరాసరి మీ గుమ్మంలోకే వస్తుంది!!

ఒక్కేడాదికి జస్ట్ 300 రుపీస్.... రెండేళ్ళకి ఓన్లీ 500 రుపీస్!

జీవిత చందా 5000 రుపీస్

G Pay Or PhonePe 9849630637

HASYANANDAM #8-215/4,
Near Ramalayam, YERRABALEM-522 503, Amaravathi.
Ph: 9849630637. email:hasyanandam.mag@gmail.com

# దెయ్యాలకే ఓ లోకముంటే...

* రావెళ్ళ *

కార్టూన్లు



హాస్యానందం
అనుబంధం

# సెల్ఫీ



పేరు : డాక్టర్ రావెళ్ల శ్రీనివాసరావు
కలంపేరు : రావెళ్ల
జననం : 6.10.1968
పుట్టినఊరు : బలిజేపల్లి, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా.
నివాసం : విజయవాడ
వృత్తి : తెలుగు ఉపాధ్యాయులు.
చదువు : T.T.C, M.A Lit, M.Ed, M.A, Ph.D, NET

**నిర్వహించిన శీర్షికలు:** అవార్డులోయ్‌అవార్డులు, సినిమాబొమ్మలు, పాతగీతలు–కొత్త రాతలు, బాలనందం, వ్యం.సం.హా.లు.మాటలకోట, చూసొద్దాం, మామయ్యమాట, సూక్తిసుధ, మహనీయులు,అల్లరి లిల్లీ, పదవికాసం,

**కార్టూన్లు** : 7 వేలకు పైన, ఈనాడు, ప్రజాశక్తి, హిందులో ఇంకా అనేక పత్రికలలో నా కార్టూన్లు ప్రచురింపబడ్డాయి.

**తొలి కార్టూన్:** 2002 లో ఆంధ్రభూమి వీక్లీలో.


**బహుమతులు:** తలిశెట్టి రామారావు అవార్డ్, శేఖర్‌అవార్డ్‌తో పాటు 10 రాష్ట్రస్థాయి బహుమతులు. బాలసాహిత్యంలో–Ph.D(2010) తెలుగువిశ్వవిద్యాలయం, తానా పిల్లల నవలల పోటీలో 2017 లో కిట్టు సాహసం నవలకు ప్రథమ బహుమతి.


**పురస్కారాలు:** బాలసాహిత్యంలో బాలబంధు సమతారావు పురస్కారం, ఆంధ్ర సారస్వత సమితి బందరు వారిపురస్కారం, గిడుగు రామమూర్తిపంతులు నవ్యాంధ్ర రచయితల సంఘం వారి తెలుగు భాషా పురస్కారం.

**నా గురించి :** మా బడి పిల్లలతో చిత్రింపచేసిన బొమ్మలు వివిధ పత్రికల్లో 300 దాకా ప్రచురించబడ్డాయి. పిల్లలతో కథలు వ్రాయిస్తున్నాను. బొమ్మలు వేయిస్తున్నాను. మొదటినుండీ డాక్టర్ జయదేవ్‌బాబుగారి కార్టూన్లే నాకు ప్రేరణ. ప్రజాశక్తి ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. 2007లో హాస్యానందంలో 'నవ్వుల డాక్టర్' కార్టూన్ల బుక్‌లెట్ వచ్చింది. కార్టూనిస్టులను ప్రోత్సహిస్తున్న రాముగారికి ప్రత్యేక కృతజ్ఞతలు. నాకుపూర్తి సహకారం అందిస్తున్న పెనుమాక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నా సహచర ఉపాధ్యాయులకు నా నమస్కారాలు.


–డా॥ రావెళ్లశ్రీనివాసరావు












అబ్బాయికి నాలుగు చేతులా
సంపాదనంటే మేం నమ్మలేదు... నిజమే!!
*రావెళ్ల*


రావెళ్ల గారు మన మీద
పాజిటివ్ గానే కార్టూన్లు గీస్తున్నాడుగానీ
ఇక పదవే పోదాం!!
*రావెళ్ల*




వెధవా..తోక కనిపిస్తే చాలు ప్రేమలో
పడి పోవడమేనా!?
*రావెళ్ల*



సెకెండ్ వేవ్ అంటున్నారు!
ఆ యూరప్ వైపు మాత్రం వెళ్లకండి!!
*రావెళ్ల*


నిజంచెప్పు! యమలోకానికి వెళ్ళొచ్చావు కదూ!!
* రావెళ్ళ *



పిల్లల్ని
కదిలించకండి...
గాఢ నిద్రలో వున్నారు!!
* రావెళ్ళ *




ఒకటిగా నొకటి పిల్ల ఆశనిగ్రహం సంబంధానికి
ఖాయం చేయండి పంతులుగారూ!!
* రావెళ్ళ *


నే చచ్చేదాకా ఎదురు చూసేకంటే
వంట నేర్చుకుని తిని చావచ్చుగా!?
* రావెళ్ళ *


లాభం లేదండీ...
అమ్మాయికి ఇక
సంబంధాలు చూడాల్సిందే!!
6
* రావెళ్ల *



అమ్మాయి రాత్రి భూలోకం పోయి ప్రేమ సినిమా
చూసొచ్చిందండోయ్!!
* రావెళ్ల *





జీవితంలో అందర్నీ విమర్శించడానికే టైమంతా
కేటాయించాడు! ఒకటి మంచి కార్టూనన్నా గీయలేక
పోయానే అని ఇప్పుడు బాధ పడుతున్నాడు!!
* రావెళ్ల *



గ్రహాలన్నీ తిరిగి ఫ్యాషన్లకు
బాగా అలవాటు పడింది!!
* రావెళ్ల *



ఇక్కడికొచ్చినా వీడి బుద్ధిమారలేదు చూడు!!
మీ ఓటు
*రావెళ్ల*


ఎక్స్‌పోజింగ్ పాత్రలయితేనే చేస్తానని
పట్టుబట్టి కూర్చుందండీ మా పిల్లదెయ్యం!!
నటి నాంచారి
*రావెళ్ల*





మనకు నరాలూ ఉండవు... రక్తమూ ఉండదు... మరి మనది ఏ గ్రూపురా?!
దెయ్యం గ్రూపురా!
*రావెళ్ల*


దెయ్యం పుటక పుట్టి హింసకు పాల్పడతావా?
ఛీ... ఛీ... నీ ముఖం నాకు చూపించకు !!
*రావెళ్ల*


నిద్రాహారాలు మాని ఆడిచచ్చాం!
ఇక్కడ ఆ దరిద్రపు గొడవలేం లేవురా!!
*రావెళ్ల*



వచ్చి వంట వండుతావా గానీ అంట్లన్నా కడిగేసి
ఉంచుతావా? లేక ఆ తిప్పలు కూడా
నేనే పడాలా?!
*రావెళ్ల*





రేపుమా కోడలికి సీమంతం... ఇలావచ్చి
బొట్టుపెట్టించుకోండి వదినా!!
*రావెళ్ల*



బతికుండగా
బాపు బొమ్మ బాపు బొమ్మ
అంటూ అంతా నా వెంట పడేవాళ్ళు తెలుసా?!
*రావెళ్ల*



మానవులే దెయ్యాలు! దెయ్యాలే మానవులు
దెయ్యాలన్నా మానవులన్నా శూన్యం
అంతా శూన్యం!!
దెయ్యాల కవిసమ్మేళనం
*రావెళ్ల*


పిల్లాడు ఏడుస్తున్నాడు! అలావెళ్లి ఓ నాలుగైదు గ్రహాలు తిప్పుకురండీ అంటున్నా వినబడిందా?!
*రావెళ్ల*





వాడికిక్కడ నచ్చలేదట! యమధర్మరాజుతో రికమెండ్ చేయించుకునయినా సరే తిరిగి భూలోకం పోతానంటున్నాడు
*రావెళ్ల*


ఏంటో వీడికెప్పుడూ అవార్డుల గోలే!!
*రావెళ్ల*



ఏంచెయ్యనే
చెవి దురద పెడుతోందిమరి
*రావెళ్ల*



వాడొట్టి తిండిబోతు! ఫంక్షన్‌కు వెళ్ళిన ప్రతిచోటా వారానికి సరిపడా లాగిస్తుంటాడు!!
*రావెళ్ల*





ఖాళీగా కూర్చోకుండా చెట్లను పెంచి అద్దెకిస్తోంది!!
TOLET
దెయ్యాల కాలనీ
*రావెళ్ల*


ఆ భూత వైద్యుణ్ణి
లొంగదీసుకోడానికెళుతూకూడా ఒకటి తాయెత్తే
కట్టుకుంటావా?!
*రావెళ్ల*


మావారికీమధ్యన మసకొచ్చింది!
అందుకే కళ్ళజోడు వేయించా!!
*రావెళ్ల*



ToLET
వాడు చూడు
అద్దె కట్టకుండా
ఎలా రుబాబు చేసి
చెట్లను ఆక్రమించుకున్నాడో
*రావెళ్ల*





ఏవండోయ్ మనోడు
దారి తప్పాడేమోననిపిస్తోందండీ!!
భక్తి పాట
*రావెళ్ల*



అదేదో గ్రహానికెళ్ళి ప్రేమలో పడింది!
ఏకంగా పెళ్ళిచేసుకుని తిరిగొచ్చింది!!
*రావెళ్ల*



అమ్మాయి పనిమంతురాలాదినా!
చెప్పినపని చిటికెలో చేస్తుంది!!



చచ్చేదాకా నేనే వంటొండానుకదా?!
ఇకనుండి నువ్వే వండాలి తెలిసిందా?!





పిల్లలకు సెలవులిచ్చారుకదా
ఆసనాలు నేర్పుతున్నాడు!!



బతికుండగా మా అమ్మదగ్గర
గిన్నెడుపంచదార అప్పు తీసుకున్నారట!
అడిగి తీసుకురమ్మంది!!


అవార్డులన్నీ మనుషులకేనా? మనకు
సన్మానాలూ సత్కారాలూ అక్కర లేదా?!
అందుకే మనకు మనమే సన్మానాలు
చేసుకుందాం!!
*రావెళ్ళ*



కన్నా... నేల మీద కాదమ్మా! అలా
గాల్లోకి పోయి ఆడుకోండి!!
*రావెళ్ళ*




పాపం వీళ్ళు కొత్తగా వచ్చారు! ఎక్కడా
చోటు లేదు, ఆ పక్క కొమ్మ మీద
ఉండనిద్దామండీ!!
సరే సరే!
*రావెళ్ళ*


ఈ సంపాదనంతా చచ్చాక
కట్టుకు పోతావా! అని ఎవరో అన్నారట
కోపమొచ్చి మొత్తం కట్టుకొచ్చింది!!
*రావెళ్ళ*


అన్నట్టు మీది చైనా! యూమై కరెక్ట్!!


అది చెదల పుట్టో
మామూలు పుట్టో చూసుకుని పడుకోవాలి
పిచ్చిమొహమా!!





మనిషిగా మారేందుకు చేసిన ప్రయోగం
బెడిసి కొట్టిందిలే!!


మన కంటూ ఒక గ్రహం ఉందనీ... అందులో
మనం హ్యాపీగా ఉన్నామనీ ఎప్పటికి
తెలుసుకుంటుందో ఈ మానవజాతి!!


మా అబ్బాయికి ఐదారు గ్రహాల్లో చెట్లున్నాయి బావగారూ!!
* రావెళ్ళ *



నా ముద్దుల కూతురు అడిగితే ఏదీ కాదనను పిన్నీ!!
* రావెళ్ళ *




డాక్టరుగారు తోకమీద అరగొద్దన్నా రొదినా! అందుకే మా అమ్మాయి తేలిక మార్గం కనిపెట్టింది!!



ఈ దురుగాలి కొట్టినప్పుడల్లా వీణ్ణి వెతుక్కు రాలేక ఛస్తున్నానొదినా.. అందుకే ఈ పని చేశా!!
* రావెళ్ళ *


గత జన్మ గుర్తుకొచ్చిందట!
జీవిత కథ రాస్తోంది!!
*రావెళ్ల*



అమ్మాయి పదిదెయ్యం
గ్రూపులకు అడ్మినండీ...!
సభ్యులందర్నీ గ్రిప్‌లో పెట్టుకుంది!!
1, 2, 3
4, 5, 6
7, 8, 9, 10.
*రావెళ్ల*




బతికుండగా బోలెడు డిగ్రీలు చేశాడు!
ఇంకా చేయాలని ఫీజుకట్టి ఇక్కడి నుండే
ప్రిపేరవుతున్నాడు!!
విజ్ఞానమే
విజయానికి
తొలి మెట్టు
*రావెళ్ల*


మనం ఇంత డెవలప్ అవుతామని
ఎప్పుడన్నా కలగన్నామా బ్రదర్!?
*రావెళ్ల*


ఈ జాగ్రత్తేదో అక్కడే తీసుకునుంటే
వీడికీ గతి పట్టేది కాదు!!


ఒకరినొకరు అర్థం చేసుకోడానికి
ఇన్నాళ్ళు పట్టింది!!




మా పెద్దదానికి తగిన మొగుడు దొరుకుతాడో
లేదోనని భయంగా ఉండాదినా!!


నేనొచ్చేదాకా ఆగుతారనుకున్నాను!
ఎంత పని చేశారండి?!



# బాపు-రమణ పురస్కార మహోత్సవం





**దీ.** 15.12.2020న హైదరాబాద్, తెలంగాణ సారస్వత పరిషత్తులో బాపు-రమణ అకాడమీ (ఆత్రేయపురం-హైదరాబాద్) ఆధ్వర్యంలో బాపు జయంతి ఉత్సవం జరిగింది.

ఈ సందర్భంగా ప్రముఖ చిత్రకారులు **గోపిగారికి బాపు పురస్కారంతో,** ప్రముఖ సినీ రచయిత, నటులు **ఎల్బీశ్రీరాంగారికి 'రమణ' పురస్కారంతో** ఘనంగా సత్కరించారు.

అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా॥కె.వి.రమణాచారి, సినీనటుడు శ్రీతనికెళ్ళభరణి, శ్రీఓలేటి పార్వతీశం, శ్రీమతి శృతి, శ్రీమతి ఉషాగాయత్రి తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా.కె.వీ.రమణాచారిగారు మాట్లాడుతూ-"ఆ బాపు మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువస్తే ఈ 'బాపు' స్టూడియోల్లోనే షూటింగ్‌లు చేస్తున్న సినీ పరిశ్రమని 'ఔట్‌డోర్'లోకి తీసుకొచ్చారన్నారు!" బాపురమణ అకాడమీ ఉన్నతాదర్శాన్ని గొప్పగా శ్లాఘించారాయన.

ప్రముఖ సినీ నటులు, రచయిత తనికెళ్ళ భరణి- బాపురమణగార్లతో తమ అనుబంధాన్ని పంచుకున్నారు.

'కళామిత్ర' వేగిరాజు సుబ్బరాజు మాట్లాడుతూ- బాపూరమణ అకాడమీ వివిధ కళారంగాల్లోని విశిష్ట ప్రముఖుల్ని సత్కరించాలని సంకల్పించి, ఆ సత్కార్యానికి శ్రీకారం చుట్టామని, ప్రతీ ఏటా ఇరువురు మహనీయులు బాపు, రమణలను స్మరించుకుంటూ వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరుస్తున్న ఇద్దరికి బాపురమణగార్ల పేరున అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు.

ఈ సభలో శ్రీ శంకర్‌నారాయణగారి 'నాట్యరేఖలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మూలకర్త శ్రీ బ్నింగారు ఒక మూల కూర్చుని సభని పర్యవేక్షించారు.

# చక్కెర 'కేళి'

హాస్యానందం సౌజన్యంతో రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్‌క్లబ్, గుంటూరు వారు నిర్వహించిన

షుగర్ వ్యాధి- పేరడీ పాటల పోటీలో 1000 రూపాయలు బహుమతి పొందిన పాటలు

## 'లక్ష్మీ నివాసం' సినిమాలోని 'ధనమేరా అన్నిటికీ మూలం...' పాటకు పేరడీ

**-రాయపురెడ్డి సత్యనారాయణ,9618672503**

పల్లవి 'మధుమేహం' అన్నిటికీ మూలం....
ఆ మహమ్మారి నిర్మూలన మానవ ధ్యేయం!
"మధుమేహం"

చరణం మానవుడా! 'అలసత్వం' విడనాడుమురా!/
'ముందుచూపు'తో వ్యాధిని నిలువరించరా!/
'నిర్మూలన' కాదు 'నివారణే' ప్రధానం!/
'అవగాహన' పెంచుకొనుట ఎంతో ముఖ్యం!!/
"మధుమేహం"

చరణం 'ధనము'న్నది నాకేమని పొంగిపోకురా!/
'అంతస్థులు-ఐశ్వర్యం' వెంట రావురా!!/
'ఆరోగ్యం' లేని బ్రతుకు పగిలిన అద్దం!/
ఆ అద్దంలో ప్రతిబింబం చూచుట వ్యర్థం!!/
"మధుమేహం"

చరణం 'మధుమేహం' సోకిందని కుమిలిపోకురా!/
'తీపి'ని త్యాగం చేస్తే బాగు బాగురా!/
ఉదయాన్నే లేచి నాలుగడుగులేయరా!/
'సమతుల్య'పు ఆహారం సంజీవనిరా!!/
"మధుమేహం"

చరణం 'వ్యసనాల'కు 'వత్తిళ్ళ'కు స్వస్తి చెప్పరా!/
'వ్యాయామం', 'ఆసనాలు' మేలు చేయురా!/
వేళకింత తింటూ విశ్రాంతి పొందరా!/
'వైద్యుల సూచన'లే నీకు 'శ్రీరామరక్ష'రా!!/
"మధుమేహం"

## 'దాగుడు మూతలు' సినిమాలోని 'మెల్ల మెల్లగా అణువణువు నీదేగా...' పాటకు పేరడీ

**-ధూళిపాళ్ళ హనుమంతరావు, 9440267416**

పల్లవి

కొద్దీ కొద్ది కొద్దీగా.. తింటూంటే హాయిగా....
కొద్దీ కొద్ది కొద్దీగా.. తింటూంటే హాయిగా..
ఒక్కపూట తింటూంటే జబ్బునేదిరాదుగా !!
ఒక్కపూట తింటూంటే జబ్బునేదిరాదుగా !!
॥కొద్దీ కొద్ది కొద్దీగా॥

చరణం

షుగరనేది దరికిరాదు నీలో...
నిజానికీ ఉంటుందది కంట్రోల్లో...
ఒక్కటే ఆశయంఅందరిలో...2
ఆ ఒక్కటీ.. మందులొద్దు ప్రతి ఇంట్లో..హాయ్
॥కొద్దీ కొద్ది కొద్దీగా॥


చరణం

బాల్కనీలో బట్టలన్ని ఉతికినాను...
వంటింట్లో గిన్నెలన్ని తోమినాను 2
చెప్పలేను, ఇల్లంతా చిమ్మినాను.... 2
కలతలేని బ్రతుకు నేను కోరినాను..
॥కొద్దీ కొద్ది కొద్దీగా॥

చరణం

కన్నులకూ కట్టుకోకు మరపు గంతలూ..
వ్యాయామం చేయాలీ..జీవితాంతమూ..2
తినేద్దాము తనివితీర ఒక్కదినం 2
పక్కరోజు వుందామూ ఉపవాసమూ..హాయ్..
॥కొద్దీ కొద్ది కొద్దీగా॥

# చెరిగిపోయిన సంతకం!



**బాపు**గారు–"కార్టూనిస్ట్‌లు ఐడియాలతో పాటు బొమ్మలు కూడా అందంగా గీయడానికి కృషి చేస్తే బాగుంటుంది..." అనేవారు.

అదే మాటని రామకృష్ణగారు మంత్రోపదేశంగా మననం చేసుకుంటూ ఒక సూపర్ కార్టూనిస్ట్‌గా ఎదిగారు.

అందుకే రామకృష్ణగారిని తలచుకోగానే మనకు గుర్తుకొచ్చేవి... ఆయన కార్టూన్లలోని నీట్‌నెస్, అమ్మాయిల సొగసు, బొమ్మల్లో కచ్చితత్వం, అందమైన ఇంగ్లీష్, తెలుగు సంతకాలు... అంతకుమించి ముఖంలోని చిరునవ్వు, ఆత్మీయ పలకరింపు.

కార్టూనిస్ట్‌గానే కాకుండా కవిగా కూడా సుప్రసిద్ధులు. తెలుగులో ఎన్నో పద్యాలు రాసారు. అనేక నాటకాల్లో పాల్గొన్నారు.

'కారవాన్' పత్రికలో రామకృష్ణగారు వేసిన 'హబ్బీ' ఇంగ్లీష్ కార్టూన్ ఫీచర్‌తో దేశవ్యాప్తంగా చాలా పాపులర్ అయ్యారు. వీరి కార్టూన్లతో ప్రేరణ పొంది, కార్టూన్ రంగంలోకి అనేక మంది కార్టూనిస్ట్‌లు ప్రవేశించారు.


ది.18,డిశంబర్,2020న ఆయన మనల్ని వదిలి వెళ్ళిపోయి... మన కార్టూనిస్టులకు ఓ పెద్ద దిక్కు లేకుండా చేసారు. ఆయన మన మధ్య లేరనే తలంపే ఎంతో బాధాకరంగా ఉంది.

50 సంవత్సరాలు నిరంతరంగా కార్టూన్లు వేసిన ఎమ్.ఎస్.రామకృష్ణగారి కొత్త కార్టూన్లు మనమిక చూడలేమన్నది మింగుడు పడని చేదు నిజం!

మరో బాధాకరమైన విషయం- 2015, జనవరిలో రామకృష్ణగారి హాస్యానందం ప్రత్యేక సంచికగా రూపొందింది... 2021, జనవరిలో ఈ వార్తా ప్రచురించడం!


వారి ఆత్మకు శాంతి చేకూరాలని, మన కార్టూనిస్టుల తరపున హాస్యానందం భగవంతుణ్ణి ప్రార్థిస్తోంది.


–బాచి












కాసులిస్తే బెడ్డు, కాదంటే మార్చురీ!
కంటికేమో జబ్బు, కాలు కోత!
సదరు నరకమేది? సర్కారు దవఖాన!
తెలుసుకొనగదోయి తెలుగువాడ!!




అంతరిక్షమెల్ల అమెరికా రష్యాల
స్వంతమైనదనుచు చింత పడకు!
ఆకసానికంటు అవినీతి మనదేగా!
తెలుసుకొనగదోయి తెలుగువాడ!!




స్వచ్ఛమైన తెలుగు సంకరముగ జేసి
కూతురు పలుకంగ కుమిలిపోకు!
తెల్గు యాంకరుగను టీవీకి పనికొచ్చు!!
తెలుసుకొనగదోయి తెలుగువాడ!!

# రాజాధిరాజు... సుబ్బరాజు

మీగడ వీరభద్రస్వామి
9441571505

**మీ పూర్వీకులు ఈ దేశంలో ఒక పెద్ద ప్రాంతాన్ని పాలించే వారని చిలక జ్యోతిష్యుడు చెప్పడంతో మనసులో మహా మస్తు ఖుషీ అయిపోయాడు సుబ్బరాజు. అదే విషయాన్ని ఎగిరెగిరి పడుతూ ఏడు గెంతులేసింది విస్తీరాకు అన్నట్లు, పట్టలేని ఆనందంతో అమాంతం భార్య భాగ్యలక్ష్మిని వాటేసుకుని పక్కింటి వాళ్ళకీ వినిపించేటట్లు చెప్పేసాడు.**

**పక్కున నవ్వి తనని పట్టుకున్న భర్తని పక్కకి నెట్టేసి–**

"బాగుంది సంబడం! తాతలనాడు నేతులు తాగారు... మా మూతులు చూడండి అన్నట్లుంది మీ బాగోతం! చిలక జ్యోతిష్యుడు చెప్పాడని తమరు రాజావారి వారసుడు అనుకుంటే సరిపోదు... ఆస్తులు అంతస్తులు ఆధారాలు ఉండాలి! అవిలేవు కదా!... ఉన్నది ఒకే ఒక పెంకిటిల్లు. ఉండటం అయితే లంకంత ఉంది, కానీ వర్షానికి తెగకారి పోయి, ఎండకి తెగ వెలుగులిచ్చి ఒంటినిండా చిల్లులతో ఉంది. ఇదైనా బాగు చేసుకుందామంటే...ఇది మా ముత్తాతకి తాత ముచ్చటగా కట్టించాడు దీన్ని కూలగొట్టడం సబబు కాదు అని అంటారు...ఇక ఇంట్లో ఈగల మోత, వీధిలో పల్లకి ప్రయాణం మన పద్ధతి" అని కాస్తా వ్యంగ్యంగా అంది భాగ్యలక్ష్మి.


"బహుశా మీది సామంతురాజుల వంశమై ఉంటుంది... అందుకే ఎప్పుడూ నిరాశగా వుంటావు మాలోకంలా...!"అని అన్నాడు సుబ్బరాజు రాజావారిలా ఫోజుపెడుతూ!

"ఇదిగో ఇలా దర్జాలకు పోయే మీ తాత ముత్తాతలు వంద ఎకరాల మాగాణి వెయ్యి ఎకరాల మెట్టు భూమిని అమ్ముకొని... మనకి పాత పెంకిటిల్లు ఇచ్చి పోయారు... మీ నాన్న గారు స్వర్గీయ రాజాబాహదూర్ అప్పలరాజు గారు తక్కువ తిన్నారేంటి...ఉన్న బంగారాన్ని ఉంపుడు గత్తెలకు తగలెట్టి మనల్ని బిక్కమొహం వాళ్ళను చేశారు. ఇక తమరూ నెలకి ముప్పై వేలు జీతం వస్తే అరవై వేలు ఖర్చు చేస్తుంటారు... మీ తాతల నుండి మీ తండ్రి వరకూ ఎంతో కొంత ఆస్తి ఉండేది. వాళ్ళు కరగేసుకొని తిన్నారు ఇప్పుడు మీ దగ్గర ఏముంది!!! మీరూ మీ పూర్వీకుల దర్జాకి డాబు దర్పాలకీ తగ్గకుండా బ్రతకాలని చూస్తారూ!" అని కాస్తా సీరియస్‌గానే అంది భాగ్యలక్ష్మి.

"చూడండి భాగ్యాదేవి గారూ! మీరు పొరపడ్డారు. మా తాత ముత్తాతలు అమ్ముకుంది తక్కువే ప్రభుత్వం వారి ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌లో కొంత పోగొట్టుకున్నారు. కొంత గుడిగోపురాలకు మాన్యాలుగా ఇచ్చారు. ఇక డాబూ దర్పాలు అంటావా...అవి మా రక్తంలోనే ఉంటాయి... అయినా మా పూర్వీకుల మాట పక్కన పెట్టు నేను వ్యసనపరుడ్ని కాదు...కొంచెం చేయి జోరుగా అడిగినా వారికి కాదనకుండా సాయం చేస్తుంటాను...అందుకే కదా కొన్ని అప్పులు పెరిగాయి! నన్నేమి చెయమంటావు? నేను నమ్మిన వారే నన్ను మోసం చేశారు ఇక నేనేమి చేసేది? " అన్నాడు సుబ్బరాజు గంభీరంగా

అంతవరకూ పూర్వీకుల అఖండ వైభవాన్ని తలచుకొని ఆనందంగా ఉన్న భర్త ఒక్కసారి ఇప్పటి తాజా పరిస్థితిని గుర్తు చేసుకొని బాధ పడటం చూసి భాగ్యలక్ష్మికి భర్తపై జాలి కలిగి– "అయ్యో! నా ఉద్దేశ్యం అది కాదండి! మీరు చిలక జ్యోతిష్యం వాడికి ఎక్కువ డబ్బులు ఇస్తే మీకు కొంచెం ఎక్కువ చెప్పి ఉంటాడు. వాడు చెప్పినా చెప్పక పోయినా మీది జమీందారీ కుటుంబం అని లోకానికి తెలుసు... అయితే కాల క్రమేణా ఆస్తులు కరిగిపోయాయి. ఒకప్పుడు అందరికీ సాయం చేసిన చేతులే ఎప్పుడైనా చేతులు చాపవలసొస్తుందేమోనన్నదే నా భయం. మీరు బాధ పడకండి... మీరు తలచుకొని కష్ట పడితే మనకీ మంచి రోజులు వస్తాయి. జమీందారీ కాకపోయినా ఇబ్బందులు లేని ఆర్థిక పరిస్థితికి మనం రావచ్చు..." అని భర్తకి ఊరట కలిగించే మాటలాడింది భాగ్యలక్ష్మి.

"తప్పకుండా బంగారం!... అంతా నువ్వు అనుకున్నట్లే జరుగుతుంది. నీకు తెలుసు కదా మా అమ్మ నాకు కానుకగా ఇచ్చిన ఈ ఉంగరం ఇప్పుడు అమ్మితే కోటి రూపాయలు వస్తుంది. దీన్ని అమ్మేసి అప్పులు తీర్చగా మిగిలిన డబ్బుల్తో ఒక హోటల్ పెడదాం అనుకుంటున్నాను...




నువ్వు ఏమంటావు!" అని అడిగాడు సుబ్బరాజు.

"కానీ మీ అమ్మగారు ప్రేమతో ఇచ్చిన ఉంగరం కదా దాన్ని అమ్మడం బాగుండదేమో...." అని అంది భాగ్యలక్ష్మి.

"అదేమీ లేదోయ్! అమ్మ ముందుచూపుతోనే చెప్పింది– నీకు అత్యవసర పరిస్థితిలో దీన్ని అమ్ముకో... సెంటిమెంట్‌కి పోయి చేతులు కాల్చుకోవద్దని" అని అన్నాడు సుబ్బరాజు.

"సరే! రేపటి నుండి రాజుల భోజనశాల స్థాపనా పనుల్లో వుందాం. కానీ... ఇక నుండైనా అడిగిన వారందరికీ దాన ధర్మాలు చేసేయకూడదు. అపాత్ర దానాలు మంచివి కావు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నా లాభం ఉండదు కదా! అంది భాగ్యలక్ష్మి.

సుబ్బరాజు, భాగ్యలక్ష్మి అనుకున్నట్లే అన్నీ జరిగాయి. ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న తమ పెంకిటిల్లులోని ముందు భాగాన్ని




సుందరంగా తయారుచేసి చక్కని భోజనశాలగా మలచి, ధర తక్కువ... శుచి రుచి ఎక్కువ... అన్న నమ్మకాన్ని వినియోగదారులకు కలిగించి కనీస లాభాలతో హోటల్‌ని విజవంతంగా నిర్వహిస్తున్నారు వాళ్ళు.

ఒకరోజు ఉదయాన్నే....

"భాగ్యాదేవిగారూ! మన భోజనశాలలో మా కోసం ఏర్పాటు చేసుకున్న మా కుర్చీలో రాత్రి మేము కూర్చొని వుండగా...కుర్చీ పుష్పక విమానమై గాలిలో ప్రయాణించి నేరుగా స్వర్గలోకం చేరింది... అక్కడ మా పూర్వీకులు..." అని సుబ్బరాజు ఏదో చెప్పబోతుండగా...

మధ్యలోనే అడ్డుతగిలి– "ఆ పూర్వీకులు రంభ ఊర్వశి, మేనకలుతో నృత్యాలు చేస్తున్నారు అంతే కదా!...

రాత్రి మీ అమ్మగారూ నా కలలోనూ కనిపించి– 'మా సుబ్బుగాడికి కలలు కనడం తగ్గించమను, ఇప్పుడు ఇవ్వడానికి నా దగ్గర విలువైన ఉంగరాలు ఏం లేవు... అసలు నేనే వాడి లోకంలో లేను... చీటికి మాటికి విలువైన ఆభరణాలు ఇచ్చేసి ఆదుకోడానికి! అని చెప్పి మీకు ముచ్చటగా ముద్దు ముద్దు చీవాట్లు పెట్టారు" అని అంది భాగ్యలక్ష్మి.

"అవునా! మరి నాకు కలలో కనిపించలేదేమి మా మాతృమూర్తి" అని అన్నాడు సుబ్బరాజు ఆశ్చర్యంగా

"మీ అమ్మగారు మీ కలలోనికే రావాలనుకున్నారట మరి రాత్రంతా మీరు మీ పూర్వీకుల సరసన కూర్చొని స్వర్గలోకంలో రంభ, ఊర్వశి, మేనక మాయలో వున్నారట కదా!" అని అంది నవ్వుతూ.

"అంతేనంటావా భాగ్యా!"అని నోరెళ్లబెట్టాడు సుబ్బరాజు సిగ్గుపడుతూ.

"అంతేనండి రాజుగారూ!" అని చమత్కారంగా అంది భాగ్యలక్ష్మి కొంటెగా నవ్వుతూ....

ఇద్దరూ హాయిగా నవ్వుకొన్నారు.

ఆ నవ్వులో ఆశాజనక మల్లెపూలు గుభాళింపు కనిపించింది. నిరాశాజనక ముళ్ల పొదలు అగుపించలేదు.

# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## కోరి కొరివితో

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

**శే**ఖర్ ఆ ఊర్లో పేరుమోసిన పెద్ద లాయరు. అతనికి ఒక కొడుకు, కూతురు. కొడుకు అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతని కూతురు ఇక్కడే ఓ ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తోంది. అయితే అనుకోకుండా ఓ రోజు, శేఖరం గారి అమ్మాయి మధుని పెళ్ళి చేసుకుని ఇంటికి వచ్చింది.

మధు, శేఖర్ చెల్లెలి కొడుకు. కానీ బాగా బద్ధకస్తుడు. అయాచితంగా అన్నీ రావాలని కోరుకునేవాడు. కనుక అతనికి తన కూతురిని ఇవ్వనని ఇదివరలో తెగేసి చెప్పేశాడు.

కానీ విధి బలీయమైనది. వాళ్ళ అమ్మాయి అతన్ని ఇష్టపడింది. ప్రేమించింది. చివరికి తండ్రికి ఇష్టం లేకపోయినా పెళ్ళి చేసుకుంది.

"ఎలాగో పెళ్ళి అయిపోయింది కాబట్టి, నువ్వే పెద్ద మనసు చేసుకోవాలి. ఛీంకరించడం మాని, అతన్ని నువ్వు అల్లుడిగా అంగీకరించడం మేలు" అని అతని బాల్యమిత్రుడు సుందరం అతనికి సలహా ఇచ్చాడు.

మనసొప్పకపోయినా ఏం చేయలేక, శేఖర్ సరే అనేసాడు. కానీ కూతురు కష్టపడి సంపాదిస్తుంటే, తన అల్లుడు గండుపిల్లిలా తిని కూర్చోవడం శేఖరాన్ని అసహనానికి గురిచేసేది... అదే విషయం సుందరానికి చెప్పాడు.

దానికో ఉపాయం చెప్పాడాయాన. అది ఏవిటంటే- "నువ్వు ఎలాగో లాయర్ కాబట్టి, మీ అల్లుడుని నీ దగ్గర అసిస్టెంట్ గా పెట్టుకో. కేసులు చూడటంలో నీకు చిన్న సహాయంగా పడుంటాడు... నీకూ హాయిగా ఉంటుంది. అలాగే మరో పక్క అతన్ని లా చదవమని చెప్పు. భవిష్యత్తులో నీ కింద పడి ఉంటాడు" చెప్పాడు.

ఆ సలహా శేఖరానికి బాగా నచ్చింది.

"సరే" అని అతని అల్లుడిని ఇల్లరికం పిలిచాడు. అతని దగ్గర అసిస్టెంట్‌గా చేర్చుకున్నాడు. తర్వాత లా కాలేజీలో కూడా జాయిన్ చేశాడు. అంతా బాగానే నడుస్తుంది అనుకున్నాడు. కొద్ది రోజుల తర్వాత సుందరం, శేఖరాన్ని కలవడానికి వచ్చాడు.

"మీ అల్లుడు దారిలో పడ్డట్టుగా అనిపిస్తుంది నాకిపుడు. ఎందుకంటే, దర్జాగా షార్జా షేక్‌లా కారులో తిరుగుతున్నాడు. ఇప్పుడు మీ ఇంట్లో ఇల్లరికం ఉండటం లేదని కూడా విన్నాను. నిజమేనా?" అడిగాడు సుందరం.

ఆ మాటలకి శేఖరం పళ్ళు కొరికేస్తూ- "నీ దరిద్రగొట్టు సలహా వల్లనే ఆ దరిద్రుడు నన్ను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బతీశాడు. కోరి కొరివి తీసుకొచ్చుకుని, నెత్తిన పెట్టుకున్నట్టయింది" చెప్పాడు శేఖరం మంటగా.


"అదెలాగా?!" అడిగాడు సుందరం బిక్క మొహంతో బిక్కుబిక్కుమని చూస్తూ.

"ఇప్పుడు చెప్పు! ఆర్థికంగా అతను శేఖరానికి ఏవిధంగా నష్టం కలిగించి ఉంటాడు. నువ్వు సరైన సమాధానం చెప్తే నీ జీతం పెంచేస్తాను... దగ్గర దగ్గరగా చెప్పినా సరే" చెప్పాడు తర్కారావ్.

"ఏముంది సార్! కట్నం అడిగి బలవంతంగా కొంత డబ్బు లాగేసి ఉంటాడు. అంతేనా సార్?" అడిగాడు సుబ్బారావు నమ్మకంగా.

"కాదయ్య సుబ్బారావు! అలా అయితే, అల్లుడిపై ఓ చిన్న కేసు వేసి బెదిరిస్తే సరిపోతుంది కానీ... అతని అల్లుడు తెలివిగా, అతని దగ్గర పనిచేస్తూ... ఏ సెక్షన్లూ, ఏవిటీ అనే 'లా' విషయాలు పూర్తిగా తెలుసుకుని, శేఖరం అమ్మాయితోనే సగం ఆస్తి కావాలని శేఖరం మీదే కేసు వేయించాడు. అదీ అసలు సంగతి. నువ్వు చెప్పలేకపోయావు. కనుక ఈసారి కూడా నీ జీతం పెంచడం జరగదు." అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా?!" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావు.



హాస్యానందం సౌజన్యంతో
రామ్‌కుమార్స్ డయాబెటిస్
అకాడమీ & డాక్టర్స్ స్మైల్‌క్లబ్,
గుంటూరు వారు నిర్వహించిన

# చక్కెర 'కేళి'



షుగర్ వ్యాధి-
పేరడీ పాటల పోటీలో
1000 రూపాయలు
బహుమతి పొందిన పాటలు

## 'నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమోరీస్' సినిమాలోని 'మౌనంగానే ఎదగమని మొక్క నీకు...' పాటకు పేరడీ

**-ఇంద్రగంటి మధుసూదనరావు, 9490947625**

**పల్లవి** చక్కెరవ్యాధి వచ్చెననీ చింతపడితె ఫలమేమి?
మనసున ధైర్యం నింపుకొనీ
ముందుకెళ్ళవలెనోయీ..
భయము వీడి ఎదిరిస్తేనే షుగరు తోక
ముడిచేస్తుంది... ఆశతోటి ముందుకు పోతే
ఆరోగ్యం నీదౌతుంది **॥చక్కెర॥**

**చరణం** నీరసంగ వుందనీ నీరుగారి పోకుమా
బలమునిచ్చు ఆహారాలు ఉన్నాయిగా
షుగరు పెరుగుతుందనీ దిగులు పడకు నేస్తమా
మంచి మంచి మందులు ఎన్నో వచ్చాయిగా..
మనిషన్నాక వ్యాధులు కూడా వస్తూవుంటాయీ..
దిగులే చెందక ధైర్యంగుంటే పారిపోతాయీ
మన ధైర్యాన్ని మించింది లోకాన ఏమున్నదీ..
వ్యాధుల్ని తరిమీ ఆరోగ్యాన్ని సొంతం చేస్తుందీ..
తెలుసుకుంటె సత్యమిదీ...తలచుకుంటె సాధ్యమిదీ
**॥చక్కెర॥**

**చరణం** తీపి అంటె మోజనీ...స్వీట్సు తినకు నేస్తమా...
షుగరు పెరిగిపోతూ వుంటది గుర్తుంచుకో...
క్రమము తప్పకుండగా...వ్యాయామం చెయ్యరా...
పారిపోని షుగరే లేదని గమనించుకో...
వదలిపెట్టరా సోమరితనమూ, దరికే రానీకూ
మొదలుపెట్టరా కాలినడకనూ, విజయం కలిగేనూ
నీ దృఢ దీక్షతో వ్యాధి అదృశ్యమైపోవురా...
నీ ఒళ్ళంత ఆరోగ్య సౌభాగ్య నిధియౌనురా...
నీ సంకల్పానికి చక్కెరవ్యాధి చేతులెత్తాలి
చక్కనైన ఆరోగ్యం నీకు సొంతమవ్వాలి **॥చక్కెర॥**

## '30రోజుల్లో ప్రేమించటం ఎలా?' సినిమాలోని 'నీలి నీలి ఆకాశం...' పాటకు పేరడీ

**పరిమళ కళ్యాణ్, 9000139756**

**పల్లవి** తీపి తీపి గులాబీ జామున్ తిందామనుకున్నా
షుగరు ఉందని గుర్తు వచ్చి మానేస్తు ఉన్నా
స్వీట్లన్నీ నోరూరిస్తున్నా ఓ ఓ ఓ
నేనేమి తినలేకున్నా ఆ ఆ ఆ ఆ
**॥తీపి తీపి గులాబీ జామున్॥**

**చరణం** షుగర్ గుర్తొచ్చి నాకే
మందులు వేసుకుంటున్నా
మాత్రలు వేసుకోకపోతే
నీరసం వచ్చేస్తూ ఉంటాదే
ఏదోకటి తినకుండా ఎట్టా ఉండాలే!!
**॥తీపి తీపి గులాబీ జామున్॥**

**చరణం** రస గుల్లాలే తినమని నోరూరిస్తున్నా
జామ కాయ బొప్పాయి తో సరిపెట్టుకుంటున్నా
ఇన్సులిన్ను రోజు తీసుకుంటున్నా
షుగర్ కంట్రోల్లో ఉండటానికే డైటింగ్ చేస్తున్నా
వైట్ బ్రెడ్డు ఫాట్ మిల్క్ తీసుకోవద్దు
వైట్ రైసు ఆలు గడ్డలు కూడా తినొద్దు
ఫ్రెంచ్ ఫ్రైసు జంకు ఫుడ్డు అస్సలు తినవద్దు
**॥తీపి తీపి గులాబీ జామున్॥**


**చరణం** బ్రైముకేమో ఫుడ్డు తీసుకోవాలె
షుగర్ సుబ్టిట్యూట్లు మనకి అస్సలు వద్దులే
కూలు డ్రింక్స్ తాగద్దు
ఫ్రూటు జ్యూస్లు తాగద్దు
ఫిషూ చికెను తినొచ్చులే
ఆకు కూరలు ఫ్రెషు కూరలు కూడా తినచ్చులే
కొద్దో గొప్పో వ్యాయామాలు చెయ్యాలిలే
మంచి నీళ్లు కాస్త ఎక్కువ తాగాలిలే
డాక్టర్ చెప్పిన మందులు అన్నీవాడాలిలే
టెస్టులు రెగ్యులర్ గా చేయించుకోవాలిలే ఏ ఏ ఏ ..
**॥తీపి తీపి గులాబీ జామున్॥**

# గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు





**మొదటి బహుమతి**

రూ.3,500/-లు
గెలుపొందిన కార్టూన్.
కార్టూనిస్ట్-ఆదినారాయణ




**రెండవ బహుమతి**

రూ.2,500/-లు
గెలుపొందిన కార్టూన్.
కార్టూనిస్ట్-ఎస్.వి.రమణ(అరుణ్)




**మూడవ బహుమతి**


రూ.1,500/-లు
గెలుపొందిన కార్టూన్.
కార్టూనిస్ట్- ఎన్.పి.ఎస్.రావు





# ప్రత్యేక జ్యూరీ బహుమతులు పొందిన 5 కార్టూన్లు


**ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి**






## యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మి స్మారక పురస్కారం-2021

**ప్రముఖ సీనియర్ కార్టూనిస్ట్ శ్రీ టీవీ గారికి అభినందన పూర్వక సత్కారం**

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ దాస్ గారి **శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారిగారి స్మారకార్థం** వారి కుమార్తెలు శ్రీమతి స్పందన, శ్రీమతి సునీలలునిర్వహించిన ఈ కార్టూన్ పోటీలో పాల్గొన్న కార్టూనిస్ట్ మిత్రులందరికీ అభినందనలు. విజేతలకు శుభాకాంక్షలు. బహుమతి ప్రదాన సభ వివరాలకోసం 9848 992 433, 8985 226 622 సంప్రదించండి.

-సంపాదకులు




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి పంపిన ఈమెయిల్ పట్టుకుని స్నేహితుని దగ్గరకు వెళ్తాడు చందు. అక్కడ రామం భార్య విషయం తెలిసి చందుకి ఓ సంబంధం గురించి చెబుతుంది. ఆ అమ్మాయిని హోటల్‌లో కలుస్తాడు చందు. ఆ అమ్మాయి చందుకి నచ్చదు. రచన డాన్స్ నేర్పించడానికి ఇందువాళ్ళింటికి వెళ్తుంది. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక కారు దగ్గరకు వెళ్ళిన సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది.

ప్రస్తుతం...

**"ఈ సెల్ ఫోన్ ను బెస్ట్ బై షాప్‌లో ఆరు నెలల క్రితం కొన్నావు కదూ? ధర 400 డాలర్లు. అవునా?" అంది.**

**"....."**

**"ఓలే! మెక్సికోలో మీ ఇంటి ముందు ఒక పాడైపోయిన ట్రాక్టర్ ఉండేది. అది ఇంకా ఉందా? అమ్మేశారా?"అంది.**

**"ని..ని..నీకెలా తెలుసు?"**

**"ఆ ట్రాక్టర్ మీ మేనమామది కదూ? బాగా తాగేవాడు... తాగి తాగి లివర్ పాడైపోయి... టపా కట్టేశాడు కదూ?" అంది.**

**"నీకు దండం పెడతా! నువ్వెవరో చెప్పు! లేదంటే, నోరు మూసుకొని ఉండు."**

**"లేకపోతే ఏం చేస్తావ్?" అంది వాటర్ బాటిల్ తీసుకొని తాగుతూ.**

**"నేను నిన్ను ఏమీ అనడం లేదు కదా? ఎందుకిలా టార్చర్ పెడుతున్నావ్?" అన్నాడు.**

"నువ్వు నన్ను ఏమీ అనకుండా ఉండడం అంటే...నాకేదో సహాయం చేస్తున్నావనే ఫీలింగ్‌లో ఉన్నావా? అలా ఉండకు!" అంది.

చాలా సేపు సెల్‌ఫోన్ రిపేర్ చేసే పనిలో పడ్డాడు. గంటయ్యింది. అది బాగవలేదు.

కోపంతో మరోసారి సెల్‌ఫోన్‌ను విసిరి కొట్టాడు.

ఆమె నవ్వి...ఆ సెల్ ఫోన్ ముక్కలను ఏరు కొచ్చి, మంచం మీద పెట్టింది. ఐదు నిమిషాలు వాటిని తదేకంగా చూసి, టక టక...ఒకే నిమిషంలో ఆ సెల్‌ఫోన్‌ను అతికించి, సెల్లో ఫోన్ టేపులు వేసి, అతని చేతికి ఇచ్చి–"ఇప్పుడు ఫోన్ చెయ్యి!" అంది.

ఓలే నోరు వెళ్ళబెట్టి చూస్తూ– ఓసేకు ఫోన్ చేసాడు.

ఐతే, ఓసే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంది.

వరసగా మూడుసార్లు చేసాడు.

ఫోన్ స్విచ్ ఆఫ్ లోనే ఉంది.

"ఈడియట్!"అని అరుస్తూ ఫోన్ ను నేలకేసి గట్టిగా కొట్టాడు ఓలే.

ఆశ్చర్యం! ఈసారి మాత్రం ఫోన్ ముక్కలవ్వ లేదు.

"అతికించడం కూడా ఒక ఆర్ట్!" అంది సౌమ్య నవ్వుతూ.

"అది సరే!... ఇంతకు ముందు ఫోన్ నువ్వు తీసుకున్నప్పుడు... నువ్వెందుకు నీ వాళ్ళకు ఫోన్ చేయలేదు?" అడిగాడు ఓలే.

ఆమె చిరునవ్వు నవ్వసాగింది.

ఆ నవ్వు చూస్తే, ఓలేకు భయం వేసింది.

"ఎక్కువగా ఆలోచించకు. జుట్టు ఊడి పోతుంది." అంది సౌమ్య నవ్వుతూ.

ఓసే జుట్టు పీకున్నాడు. పాతిక వెంట్రుకలు ఊడి, చేతుల్లోకి వచ్చాయి.

✦✦✦

"హలో... మీరు చూస్తున్నది టీవీ37.... అమెరికా నుండి రిపోర్ట్– తెలంగాణ అమ్మాయి రచన, ఆంధ్రా అమ్మాయి సౌమ్య..తెలంగాణ ఈవెంట్ తర్వాత ఎలా కిడ్నాప్‌కు గురయ్యారో, హ్యూస్టన్ నార్త్ తెలంగాణ అధ్యక్షుడు,ప్రముఖ పారిశ్రామికవేత్త అయిన శ్రీ రాఘవరావు గారు ఇప్పుడు మనకు వివరిస్తారు.." చెప్పాడు టీవీ యాంకర్.



అమెరికాలో ఉన్న మూడు తెలుగు టివి ఛానళ్ళ రిపోర్టర్లు మైకులు, రాఘవరావు మూతి పై పెట్టి ఉన్నారు.

మీడియా ముందు ఉత్సాహంగా మాట్లాడ డానికి రాఘవరావు అత్యుత్సాహంతో సిద్ధంగా ఉన్నాడు.


"గిప్పుడు మాట్లాడొచ్చునా?" అన్నాడు రాఘవరావు.

"ఆఁ! మాట్లాడండి సర్! "

"అదీ... మరీ...యాక్చువల్లీ..." అని తెలుగువారు విదేశాలకు వెళితే ఎలాగైతే ఈ యాక్చువల్లీ పదాన్ని తెగ వాడతారో అలాగే స్టార్ట్ చేసాడు.

"యాక్చువల్లీ...తెలంగాణ హ్యూస్టన్ అధ్య క్షుడినైన నేను తెలుగువారి కోసం నిరంతరం పాటుపడాలనే మంచి ఉద్దేశ్యంతో ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసాను.

ఆ కార్యక్రమానికి ఎందరో తెలుగువారు వచ్చారు. వారందరికీ చక్కటి కార్యక్రమాలు... ఏర్పాటు... ఏ...ర్పాటు...చేసాం... చేసాం. అందులో బతుకమ్మ పాటలు, సినిమా పాటలు, కామెడీ స్కిట్లు ఇలా ఎన్నో ఎన్నెన్నో చేసాం... ఆ కార్యక్రమానికి నేను చక్కటి తెల్లటి పైజామా కుర్తాను ధరించి సాంప్రదాయ పద్ధతిలో తయా రయ్యాను... ఇకపోతే...ఆ కార్యక్రమంలో నా బిడ్డ ఇందు కూడా మస్తుగా డాన్స్ చేసింది. అసలు నా కూతురని చెప్పడం కాదుగానీ... ఇందు సక్కంగ వంట చేస్తుంది... మస్తు ఆడు తుంది. మంచిగ పాడుతుంది. అటు మాడ్రన్ గళ్‌లానూ, ఇటు సాంప్రదాయమైన అమ్మాయి గాను ఎప్పుడు, ఎక్కడ ఎలా ఉండాలో అలా ఉంటుంది...ఇక నా భార్య ఎంతగొప్పదంటే... ఆమె చేతి చింతపండు పులిహోర తిన్నవాడె వ్వడూ... మరోసారి వడ్డించండని అనకుండా ఉండలేదు. అసలు పులిహోరలో మిరప కాయలకు పులుసుపట్టుకుంటే ఉంటుంది చూసారూ..."




"సార్! ఇవన్నీ కాదు సార్... ఇద్దరు అమ్మాయిలు ఎలా కిడ్నాప్ అయ్యారో వివరిం చండి సర్! మీ ఈవెంట్ గురించి వేరే కార్యక్రమం వేస్తాం!" చిరాగ్గా చెప్పాడు టివి యాంకర్.

"అంటే... ప్రిపేర్ అవకుండ నేను ఏదీ చెప్ప లేనయ్యా!... ఆ దిక్కుమాలిన కెమెరాను చూస్తుంటే హర్రర్ సినిమాలో దెయ్యాన్ని చూసి నంత భయం వేస్తోంది!" చెప్పాడు రాఘవ రావు.

"కెమెరా ఉందని ఆలోచించకండి సార్!" అంది ఓ యాంకరమ్మ.

"కంటికి కనిపిస్తుంటే లేదని ఎలా నమ్మ మంటావమ్మా? అదేమైనా చీమా?... ఏనుగు మొహమంత ఉన్నాయి మీ కెమెరాలు...పోనీ మీరు కెమెరాలు తీసుకుపోయి, చెట్ల చాటున కూర్చుంటారా? అప్పుడు టెన్షన్ లేకుండా మాట్లాడతాను?" అన్నాడు రాఘవరావు.

"ఏమిటి!? కెమెరాలతో చెట్ల చాటుకా? ఇది అమెరికా అని మీరు మర్చిపోతే ఎలా సార్?" అన్నాడు యాంకర్

"సార్! ఇది రియాలిటీ షో కాదు. న్యూస్ రిపోర్ట్!" అంది యాంకరమ్మ సీరియస్‌గా.

"వణుకు వస్తోందయ్యా..."

"ఓ పని చేయండి. మేము ప్రశ్నలు వేస్తాం. మీరు సమాధానాలు చెప్పండి!" అన్నాడు యాంకర్.

"ఇదేదో బాగుంది. కానివ్వండి..."

"ఆ ఇద్దరమ్మాయిలను... ఎవరు కిడ్నాప్ చేసారు?"



"తెలీదు... ఎవరో కిడ్నాపర్స్ అయ్యుంటారని అభిజ్ఞవర్గాల భోగట్టా..." చెప్పాడు.

"ఆ అమ్మాయిలను ఎందుకు కిడ్నాప్ చేసి ఉంటారు?"

"బహుశా డబ్బు కోసం అయ్యుంటుందని.. మేధావివర్గాలుఅభిప్రాయపడుతున్నాయి!" అన్నాడు.

"కిడ్నాపర్స్ డిమాండ్స్ ఏమైనా తెలుసా?"

"ఇంకా తెల్వదు...అని విశ్వసనీయవర్గాల సమాచారం."అని సమాధానమిచ్చాడు.

మళ్లీ ముగ్గురు యాంకర్స్ కెమెరాలు ఆఫ్ చేయించి– "అయ్యా! మీరు సమాచారం చెబుతునట్లు లేదు. మా మీడీయా వారిని వెటకారం చేస్తున్నట్లు ఉంది. జనం... కామెడీగా చూస్తారు దీన్ని!" అన్నాడు ఓ యాంకర్.

"అదేంటండీ మీరందరూ ఇలాంటి భాషేగా మాట్లాడేది?...ఎన్నో ఏళ్ళుగా పత్రికలు చదువుతున్నాను." అన్నాడు రాఘవరావు.

"మీరు వాడకూడదు సార్! ఆ భాష మేమే వాడాలి!!"

"అని మేధావివర్గాలు అభిప్రాయపడుతున్నారా?" సీరియస్‌గా అన్నాడు రాఘవరావు.

"సర్! ఎందుకలా సీరియస్ అవుతున్నారు?" అంది యాంకర్.

"లేకపోతే ఏమిటండీ... ఏం మాట్లాడినా, ఎట్లా మాట్లాడినా తప్పులు పడుతుంటే ఎలా మాట్లాడేది చచ్చేది." అన్నాడు రాఘవరావు.

ఇందు వేసిన బ్రేక్‌తో రాఘవరావు ఈ లోకంలోకి వచ్చాడు.

'అదేంటి!? ఇదంతా కలా!... అమ్మో!!... మీడియాతో జాగ్రత్తగా మాట్లాడాలి. 'అసలు ఆ అమ్మాయిలను..మెక్సికోకు తీసుకెళ్లి అమ్మేయడానికి ఎత్తుకుపోయారని మీడియాలో చెబితే? అప్పుడుంటది నా సామిరంగా...నాకు మీడియాలో ఫుల్ కవరేజి ఇస్తారు.

ఆ ఇద్దరు అమ్మాయిల కిడ్నాపును మీడియాకు ఎలా చిలువలుపలువలుగా చెప్పాలో బాగా ప్రిపేర్ అవుతాను...' మనసులో అనుకుంటూ కారు దిగాడు.

వెనక కారులో రామం, చందు దిగారు.

**(సశేషం)**

## చక్కెర 'కేళి'



హాస్యానందం సౌజన్యంతో
**రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్‌క్లబ్, గుంటూరు వారు నిర్వహించిన**

## షుగర్ వ్యాధి- పేరడీ పాటల పోటీలో
## 1000 రూపాయలు బహుమతి పొందిన పాట

'మిస్సమ్మ' సినిమాలోని 'బృందావనమది అందరిదీ...' పాటకు పేరడీ

**-డాక్టర్ రమణ యశస్వి, 9848078807**

**పల్లవి** మధుమేహమ్ము నిశ్చయమ్మురా జీవనశైలి మార్చు కొమ్మురా
మార్చుకుంటే భయమ్ము లేదురా ఇంక నీకు భయమ్ము లేదురా
**॥మధుమేహమ్ము...॥**

**చరణం** డ్రింకు జంకు లేక రోజూ వాకింగుకు పొమ్మురా
అప్పుడే డయాబెటిస్ పై జయమ్ము నీదిరా... జయమ్ము నీదిరా
ఏ నాటికైన షుగర్ వ్యాధి నశించితీరునురా
పరిశోధనలది పైచేయి అయితీరునూ... అయి తీరునూ...
ఏ రోజుకైన మనిషే జయించి తీరునూ
స్వీటు జబ్బును పారదోలునూ... పారదోలునూ
అతి మూత్రం అతి దాహం తోపాటు
బరువుతగ్గును... బరువు తగ్గును **॥మధుమేహమ్ము...॥**

**చరణం** మనుషులంతా మధుమేహం పై
అవగాహన సాధించాలి ...సాధించాలి
రక్తంలో మితి మీరిన చక్కెర స్థాయిని గుర్తించాలి... గుర్తించాలి
ఆహార అలవాట్లు మీరు మార్చుకోవాలి స్వీట్లు, తీపులు మానాలి
కూరెక్కువ అన్నంతక్కువ తినాలి
కీరదోస ముక్కలు తినాలి **॥మధుమేహమ్ము...॥**

**చరణం** పతుల మీద పతులు వచ్చును
నెఫ్రోపతి, రెటినోపతి, న్యూరోపతి, వాస్క్యులోపతి,
ఇలా ఎన్ని పతులు వచ్చినా చక్కర జబ్బుపైన నిర్లక్ష్యం
ఉండకూడదు... ఉండకూడదు... ఈ జబ్బు ప్రాణాంతకమని
మరువకూడదు...మరువకూడదు **॥మధుమేహమ్ము...॥**

**చరణం** సిగరెట్లు మానాలి, అధిక బరువు తగ్గాలి, వ్యాయామం చేయాలి
డయాబెటిక్ డైట్ తినాలి, తప్పదురా ఓ మనిషీ ... తప్పదురా ఓ మనిషీ
హార్ట్ అట్టాక్ రావడం, పురుషత్వ లోపం, గాయాలు మానకపోవడం
నిలుపుము ఓ మనిషీ ... ఓ మనిషీ **॥మధుమేహమ్ము...॥**

**చరణం** మంచి ఫుడ్ తినుకో తినుకో... సమయానికి నిద్రపోవాలి
వాతావరణ కాలుష్యంబ్రో... టైపు2 షుగర్కి కారణాలు ఎన్నో
**॥మధుమేహమ్ము నిశ్చయమ్మురా జీవనశైలి మార్చు కొమ్మురా...॥**

సౌజన్యంతో రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్‌క్లబ్, గుంటూరు వారు నిర్వహించిన

# చక్కెర 'కేళి'



షుగర్ వ్యాధి- **పేరడీ పాటల పోటీలో 1000 రూపాయలు బహుమతి పొందిన పాటలు**

## 'లక్ష్మీ నివాసం' సినిమాలోని 'ధనమేరా అన్నిటికీ మూలం...' పాటకు పేరడీ

**-ఇందూరి శ్రీనివాస్, 9885277603**

**పల్లవి** షుగరేరా జబ్బులకి మూలం
ఆ షుగరు లెవెలు తెలుసుకొనుట ఒంటికి లాభం
షుగరేరా జబ్బులకి మూలం
ఆ షుగరు లెవెలు తెలుసుకొనుట ఒంటికి లాభం
షుగరేరా జబ్బులకి మూలం....

**చరణం** మానవుడే మిఠాయిలను శృజియించెనురా
వాటికి తానే తెలియని దాసుడాయెరా **॥2॥**
తన నాలుక అదుపులోన పెట్టినవాడే
తన నాలుక అదుపులోన పెట్టినవాడే
సుఖవంతుడు బలవంతుడు ధనవంతుడురా
**॥షుగరేరా జబ్బులకి మూలం....॥**

**చరణం** ఉన్ననాడు మిఠాయిలను దూరముంచరా
షుగరొస్తే భయపడకా మందువాడరా **॥2॥**
మధుమేహం జబ్బు కాదు జాగ్రత్తగుంటే
మధుమేహం జబ్బు కాదు జాగ్రత్తగుంటే
హయ్యో వదలి పోవు శరీరాలు ఇది తెలియకుంటే....
**॥షుగరేరా జబ్బులకి మూలం....॥**

**చరణం** భార్య నోటిమాటలో స్వీటున్నదిరా
చంటిపాప నవ్వుల్లో తీపున్నదిరా **॥2॥**
శ్రమపడితే నీకెన్నడు షుగరేరాదు
శ్రమపడితే నీకెన్నడు షుగరేరాదు
ఆ మిఠాయిలను నిందించుట మంచిదికాదు
**॥షుగరేరా జబ్బులకి మూలం....॥**

## 'కులగోత్రాలు' సినిమాలోని 'అరెరే చేతిలో డబ్బులు పోయెనే...' పాటకు పేరడీ

**-దినవాహి సత్యవతి,9790752180**

**పల్లవి** అరెరే! చక్కెర వ్యాధి వచ్చెనే
అరెరే! తీపికి దూరం చేసెనే **॥అరెరే॥**
చక్కెరవ్యాధీ వచ్చిందీ తీపికి దూరం చేసిందీ
ఐసుక్రీములూ పాయసమ్ములూ
అన్నీ కట్టడి చేసిందీ **॥అరెరే॥**

**చరణం** అరె బీదాగొప్పా తేడాలేక షుగరు వచ్చునోయీ
దీనికి పరిష్కారమేదీ?
అస్సలు దిగులు వలదు భాయీ
జీవనశైలి మార్చవోయీ
నిర్లక్ష్యంతో చక్కెర వ్యాధి తెచ్చుకుంటివోయీ
మరి ఇక నిబ్బరించవోయీ **॥అరెరే॥**

**చరణం** వ్యాయామంపై ధ్యాస పెట్టిన ఫలితం దక్కేదీ
చక్కెరవ్యాధి తప్పేదీ
జీవితం చక్కగ ఉండేదీ
ఆరోగ్యంపై ఖర్చు పెడితె హాయిగ ఉండేదీ
బోలెడు టెన్షన్ తప్పేదీ **॥అరెరే॥**

**చరణం** వ్యాధీ బాధా తగ్గేదెలాగు చెప్పవయ్య ముందూ
మందులు వేసుకోర బంధూ
ఇంకా ఏమీ చేయవచ్చు?
కాకర జ్యూసు తాగవచ్చు
లక్కు కుదిరితె ఈ దెబ్బకు
మన జబ్బు కుదరవచ్చు
పోతే! వ్యాధి ముదరవచ్చు
చివరకు ఇన్సులిన్ను వచ్చు **॥అరెరే॥**

# హమ్మ నా అత్తో...

భాగవతుల భారతి
8121712950

**"నాలుగింట శని పాపి... సప్తమంలో రాహువూ కలహ కారకుడు, గురువేమో నీచంలో పడ్డాడూ, నీచభంగ రాజ యోగం అనుకోండి, ఎటునుండి చూసినా.... అబ్బే ఏం బాగుండలేదండీ!"**

నాలుకబయటపెట్టి పెదవులు చప్పరిస్తూ, ఇంకా ఏవేవో చెబుతూనే, వాటికి తను తీసుకోవలసిన జాగ్రత్తలూ, మెలకువలూ, చెప్పిందే చెప్పి, దక్షిణ పుచ్చుకున్నాడు కరటక శాస్త్రిగారు.

పర్వత వర్ధనమ్మకి మాత్రం గుండెల్లో రైళ్ళు పరుగెత్తటం మొదలయింది. ఎన్నేళ్ళ నుండో, పర్వత వర్ధనమ్మ కుటుంబానికి మంచీ చెడూ, ఆ శాస్త్రిగారే చెబుతారు.

పిల్లలు అవన్నీ చాదస్తాలే అని విసుక్కుంటూనే తల్లి మాట జవదాటక కాస్తో కూస్తో ఆచరిస్తూనే ఉన్నారు.

భర్త పోయాక... భయంతో కూడిన చాదస్థంతో కూడిన, జాగ్రత్తతో కూడిన, బాధ్యతతో కూడిన అదో లాంటి భావం ఇంకా ఎక్కువైంది పర్వతవర్ధనమ్మలో... ఈకలు పీకేసిన కోడిలా, చీకేసిన తాటి టెంకలా ముఖం పెట్టుకుని, గబగబా ఇంటికొచ్చి, చెప్పులు ఎడాపెడా విప్పేసి, మంచంమీద పడిపోయింది పర్వత వర్ధనమ్మ– "బామ్మా! హాండ్ వాష్, లెగ్ వాష్ చేసుకోలా పప్పి షేమ్ షేమ్" అని మనుమడు అంటున్నా పట్టించుకోకుండా.

కోడలు శాంత మాత్రం ముఖం చెంబులా పెట్టుకుని మూతి ముప్పై వంకర్లు తిప్పి అత్తగార్ని అడిగితే ఏం తంటానో, అనుకుంటూ గదివంక మిట్టి మిట్టి చూస్తోంది.

తల్లి ముఖం వేలాడేసుకుని ఉండటంచూసి –"అమ్మా! ఏమయిందీ?" అడిగాడు శంకర్.

"జాతకాలు చెప్పే శాస్త్రిగార్ని కలిసివస్తున్నానురా! వచ్చేనెల నాల్గవ తేదీ వరకు మీ గ్రహస్థితి సరిగాలేదు, మీకు కీడు జరగవచ్చూ...మీరు ఎవరిజోలికీ వెళ్ళవద్దు. సర్వఅవయవాలూ అదుపులో ఉంచుకోవాలీ, నోరుకూడా అన్నం తింటానికే తెరవాలీ అని చెప్పాడురా!" చెప్పింది పర్వతవర్ధనమ్మ.

"అదంతా మూఢనమ్మకమమ్మా!...నమ్మకూ!!" అని కొడుకు అంటున్నా వినకుండా, గదిలో మంచం ఎక్కేసి... నోరు మాత్రం అదుపులో ఉంచుకోక, వేలెడు పనికూడా ముట్టుకోకుండా... "అమ్మో! నన్ను జాగ్రత్తగా ఉండాలన్నారు కాలి కింద పెట్టకూడదన్నారు."

"ఏమే! ఇది కావాలీ అది కావాలీ" అని కోడల్ని సేవలపేరుతో హింసించేస్తోంది వర్ధనమ్మ. విషయం తెలుసుకుని అదేదో విషాద వార్త విన్నట్లుగా హుటాహుటిన, వర్ధనమ్మని చూడటానికి కూతురు లక్ష్మి వచ్చింది.

ఇక ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ రెండు రోజుల గడిపేసారు.

"ఒకటవ తారీఖు వచ్చేసిందే... ఇంక ఫరవాలేదు. అమ్మా! మన ఇంటికి వెడదాం రా!" అని తీసుకుపోయింది లక్ష్మి.

వెళ్ళిన మరునాడు బాతురూంలో దభేలున చప్పుడైంది.

ఇంట్లో అందరి గుండెలూ గుభేలుమన్నాయ్.

వెళ్ళిచూస్తే లక్ష్మి కాలుజారి పడిఉంది.

డాక్టర్‌కి చూపితే "కాలు విరిగిందీ తలకూ దెబ్బ బలంగానే తగిలిందీ, బెడ్ రెస్ట్ కావాలి." అన్నాడు.

ఇక కూతురికి సేవల చేస్తోంది పర్వత వర్ధనమ్మ.

"అత్తయ్యగారూ మీకు కీడు అన్నారు. కీడు మీ కూతురికి సేవ చేసే రూపంలో వచ్చిందేమోనండీ!" అని అల్లుడు మేలమాడితే...

"భలే వారుఅల్లుడూ! ఇంకానయం! అక్కడుండగా కోడలు కాలుజారి పడలేదు... ఇంటెడు చాకిరీ నెత్తిమీద పడేది! అయ్యో! నా కూతురికేగా ఈ మాత్రం సాయం చేయలేనా?" అంది.

"అత్తా! నీ 'అత్త' బుద్ధి పోనిచ్చుకోలేదుకదా! అని అల్లుడు ముక్కుమీద వేలేసుకున్నాడు.



# నెల నెలా నవ్వుల వెన్నెల
# ఈ నెల అంశం- ముగ్గు



**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** అందరూ కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులందరూ **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో కార్టూన్లు వేయాలనే మా నిర్ణయానికి ఎడిటర్ శ్రీ రాముగారు మా కోసం రెండు పేజీలు కేటాయించినందుకు మా అందరికీ చాలా సంతోషంగా ఉంది. అందుకు రాముగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. కొత్త సంవత్సరంలో కొత్తగా అమరిన మా అందరి కార్టూన్ల కలెక్షన్ మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తాము. మీ స్పందన కూడా తెలియజేయండని పాఠకులను కోరుతున్నాము.

**-ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు**



































**'ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు'** అనే వాట్సాప్ గ్రూపు సభ్యులు, ప్రతినెలా ఒక అంశం మీద కార్టూన్లు వేసీ, వాటిలోంచి 12 కార్టూన్లు ఎంపిక చేసి, హాస్యానందంకు పంపగా, ఆ కార్టూన్లు ఈ నెల నుండి **'నెల నెలా నవ్వుల వెన్నెల'** అనే కొత్త శీర్షికన ప్రచురించడం జరుగుతుంది. –ఎడిటర్

## తెలుగు హాస్య పత్రికల చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా

# 200 వ


## సంచికకు చేరుకుంటున్న

# హాస్యానందం

**200 వ సంచిక**
**మన సినీ హాస్య నటీనటుల**
**ప్రత్యేక సంచికగా**
ఫిబ్రవరి హాస్యానందం
ప్రముఖ సినీ కాలమిస్టు శ్రీ సరయూ శేఖర్
గౌరవ సంపాదకత్వంలో రూపుదిద్దుకుంటోంది.



Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P


Save Water
With Jaquar Taps
అందరికీ
ఆంగ్ల నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
Sambamurty Enterprises
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

Hasyanandam January 2021. RNI No. APTEL 08387/01/1/2003-TC


# Happy New Year

నవ్వే జనా సుఖినోభవంతు...
వైద్య సలహాలతో పాటు రోజూ నవ్వండి... ఆరోగ్యంగా ఉండండి!

డా॥ రామకుమార్'s

ESTD1995

## యస్.వి.ఆర్.షుగర్ హాస్పిటల్

**Opp: Veterinary Hospital, Bhagathsingh Center, Kothapet, GUNTUR.**
**Ph: 0863 2320048. email: ramdiabetologist@yahoo.com**

## S.V.R. DIABETES & DENTAL CARE CENTRE

మీ సేవలో
26
YEARS
IN DIABETIC CARE



**డా॥ వి.రామకుమార్**
MBBS, DIP.DIAB,(Crotia),
Fellowship in Diabetes (Swden)
షుగరు వ్యాధినిపుణులు

**డా॥ వి.కమల** B.D.S., FAGE
దంత వైద్యనిపుణులు
రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్-కట్టుడు పళ్ళు అమర్చుట-
ఫిక్స్‌డ్ దంతాలు అమర్చుట-ఎత్తు, వంకర పళ్ళు సరిచేయుట-
చిగుళ్ళ వ్యాధికి చికిత్స- ఇంప్లాంట్స్.

ఆటోమేటెడ్
ఇంపోర్టెడ్ పరికరాలతో
రక్తపరీక్షలు



H baic
B10 RAD D10

Fully Automated
Blood Chemistry Analyzer



## DIABETES WE CARE